కరీంనగర్ వార్త
కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల
ఆదివారం 19, మే 2024 8 పేజీలు

# టీఎస్ స్థానంలో టీజీ తక్షణమే అమలు

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త: టీఎస్ స్థానంలో టీజీ అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో దీంతో జిల్లాలోని అన్ని శాఖల ఉన్నత అధికారులు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అబ్రివియేషన్స్ సూచించే టీఎస్ స్థానంలో టీజీని వినియోగించేందుకు కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ చేసిన దృష్ట్యా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి శుక్రవారం ఉత్తర్వులు వెలుపడ్డాయని పేర్కొన్నారు.

2లో...

# మామిడి రైతుల కంట కన్నీరు

- గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం తగ్గిన మామిడి దిగుబడి
- మామిడి మార్కెట్లో వ్యాపారుల మోసాలు
- రైతుల వద్ద నుండే కమీషన్ కటింగ్
- మొదట మామిడి కాయకు ఒక రేటు మార్కెట్‌కు తెచ్చాక మరో రేటు
- మామిడి రైతులను మోసం చేస్తున్న వ్యాపారులు
- పట్టించుకోని సంబంధిత అధికారులు



2 లో..

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త: ఎండనకా వాననక అరుగాలం కష్ట పడిన మామిడి రైతులు ఈ సంవత్సరం కూడా రోగాలతో మామిడి కాత లేక కొద్దిపాటి కాతను మార్కెట్‌కు తెస్తే మామిడి వ్యాపారులు కాయ సైజు సరిగా లేదంటు మామిడి రైతులు మోసం చేస్తున్నారు. రైతులు మామిడి కాయను మామిడి మార్కెట్‌కు విక్రయాలకు తీసుకువస్తూ కాటన్, చురా, చిన్న కాయ, పగిలినది అంటు రేటు తక్కువగా పెట్టి మామిడి కాయలు వ్యాపారులు కోనుగోలు చేయడంతో మామిడి రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు.



2 లో..

# గుప్తనిధుల కలకలం

## వెంకటేశ్వర ఆలయంలో తవ్వకాలు

మానకొండూర్, ప్రభాతవార్త : మానకొండూర్‌లో గ్రామ శ్రీవెంకటేశ్వర ఆలయంలో గుప్తనిధుల కోసం తవ్వకాలు జరిగినట్లు శనివారం గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మానకొండూర్ గ్రామ శ్రీవెంకటేశ్వర ఆలయం శ్రీనివాస్‌నగర్ గ్రామంలోని గుట్ట ప్రాంతంలో ఉన్న దేవాలయం తాళం పగలకొట్టి దేవాలయంలో ముఖద్వారానికి ఎడమవైపు గుర్తు తెలియని వ్యక్తులు గుప్తనిధుల కోసం తవ్వకాలు చేపట్టిన సంఘటన మండలంలో చర్చనీయాంశంగా మారింది.

# ప్రేమ పేరుతో యువకుడిని మోసం చేసిన గాజువాక యువతి

- 16 లక్షలు తీసుకొని ఆస్ట్రేలియా పరార్
- మనస్తాపానికి గురై యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య
- కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో ఘటన



2 లో..

తిమ్మాపూర్,ప్రభాత వార్త: ప్రేమ ,పెళ్లి పేరుతో యువకుడిని మోసం చేసి,16 లక్షలతో ఆస్ట్రేలియా ఉడాయించిన యువతి ఘటన కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది.

# జిల్లా అధికారులతో ఫ్లయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయాలి

- అభ్యర్థుల అవసరాల మేరకు అదనపు బస్సుల వసతి కల్పించాలి
- పరీక్ష కేంద్రాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలి
- హైదరాబాద్ నుండి వీడియోకాన్ఫరెన్స్‌లో టిఎస్‌పిఎస్ చైర్మన్ మహేందర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త : జిల్లాలోని గ్రూప్ వన్ పరీక్ష కేంద్రాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాలలో మౌళిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్‌లకు టిఎస్‌పిఎస్ చైర్మన్ మహేందర్ తెలిపారు.



2లో...

# మామిడి రైతుల కంట కన్నీరు



మొదటి పేజీ తరువాయి..

గత నాలుగు సంవత్సరాల నుండి మామిడి రైతులు నష్టలలో కొట్టి మిట్టు అడుతున్నారు. గత రెండు సంవత్సరాలు కరోన కారణంగా మామిడి పంట రేటు లేక నష్టాలు పాలు కాగా ఈ సంవత్సరం మొదటినుండి మంగు నల్ల మచ్చలు పూత రాకపోవడం తదితర కారణాలతో మామిడి కాత చాల తక్కువగా వచ్చింది. దీంతో మార్కెట్లో వ్యాపారులు సిండి కేటు అయి రేటు ఎక్కువగా పెట్టక పోవడం తో రైతులు ఎవరితో చెప్పుకోలేక తీవ్రంగా నష్టపోయి కన్నీరు మున్నీరు అవుతున్నారు. గతంలో జాతీయ మార్కెట్లో జగిత్యాల మామిడి చోటు దక్కింది. కొన్నేళ్లుగా దేశంలోని ఉత్తరాది రాష్ట్రాలోని వివిధ మార్కెట్లలో జగిత్యాల ప్రాంతానికి చెందిన మామిడి పండ్లకు మంచి గిరాకీ ఉండేది. ఉత్తర ప్రదేశ్, హర్యాన, చండీఘర్, రాజస్థాన్, ఢిల్లీ, ఆగ్రా,బంగ్లాదేశ్, కాశ్మీర్, మధ్యప్రదేశ్‌తో పాటు, దక్షిణాదిలో ఉన్న కేరళ తదితర రాష్ట్రలలో జగిత్యాల మామిడికి మంచి గిరాకి ఉండడంతో లారీలలో, రైల్లలో రవాణ కాగా సుమారు ఏటా వందల కోట్ల రూపాయల వ్యాపారంతో ఉత్తర తెలంగాణాలోనే అత్యంత కీలకమైన మామిడి మార్కెట్‌గా జగిత్యాల మార్కెట్‌గా మంచి పేరు ఉండేది.

ఏటా వందల కోట్ల వ్యాపారం : జగిత్యాల మామిడి మార్కెట్ సీజన్‌లో ఏటా వందల కోట్ల రూపాయల వ్యాపారం సాగుతుండేది. ఏప్రిల్ మధ్య వారం నుండి జూన్ చివరి వారం వరకు కొనసాగే సీజన్‌లో నిత్యం జగిత్యాల మార్కెట్ నుండి పెద్ద సంఖ్యలో మామిడి కొనుగోలు జరుగుతాయి. కొనుగోలు చేసిన మామిడిని దేశంలోని వివిధ ప్రధాన నగరాలకు రవాణ చేస్తున్నారు. గతంతో జగిత్యాల మార్కెట్ నుండి వంద ల కోట్ల రూపాయల వ్యాపారం సాగినట్లు మార్కెట్‌శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రతి సీజన్‌లో వందల లారీల మామిడి రవాణ అవుతున్నది.

ఇతర జిల్లాల నుండి జగిత్యాల మార్కెట్‌కు మామిడి కాయ.. జగిత్యాల జిల్లా నుండి కాకుండా ఆదిలాబాద్, చెన్నూర్, నిర్మల్, మంచిర్యాల, లక్సెట్‌పేట, హుస్నాబాద్, పెద్దపల్లి తదితర ప్రాంతల నుండి రైతులు జగిత్యాల మామిడిమార్కెట్‌లో మామిడికాయల విక్రయాలు జరువు తుంటారు. జిల్లాలో అరవై వేల ఎకరాల్లో మామిడి తోటలు సాగులో ఉండగా, జగిత్యాల డివిజన్‌లోనే 70శాతం తోటలు ఉండటం గమనార్హం. దీంతో జగిత్యాల ప్రాంతం మామిడి పంటకు జిల్లాలోనే పేరుగాంచింది.

**వ్యాపారుల సిండికేట్‌తో రైతులకు తీవ్ర నష్టం..** జగిత్యాల మార్కెట్‌లో సీజన్ ప్రారంభం అయిన నాటి నుండి మామిడి కాయలు చిన్నగా మచ్చలు ఉండడంతో కాయకు రేటు పెట్టడం లేదు. అంతే కాకుండా వ్యాపారులు సిండి కేట్ కావడం రైతులు తెచ్చిన మామిడి కాయలకు రేటు పెట్టక పోవడం జరుగుతుంది. మొదట రైతు మార్కెట్‌కు వచ్చి కొన్ని కాయలు వ్యాపారులకు చూపెట్టి విటికి ఎంత రేటు పెడుతవు అని అడిగి రేటు మాట్లాడుకోని పోయి మామిడి కాయలు తెచ్చినంక మొదట అనుకున్న రేటు వ్యాపారి పెట్టడం లేదు, దీంతో అరైతు మామిడి కాయలను ఎమి చేయాలో తెలియక వ్యాపారులకు ఇచ్చిపోతున్నారు.

ధర నిర్ణయంలో వ్యాపారులదే హావా : మామిడి కాయ ధర నిర్ణయంలో వ్యాపారులే కీలక పాత్ర పోషిస్తున్నారు. రైతులు, తోటల గుత్తదారులు కొన్ని కాయలు తీసుకొని మార్కెట్‌లోని వ్యాపారులను సంప్రదిస్తున్నారు. కాయలను పరిశీలించిన తదుపరి వ్యాపారులు ధర నిర్ణయం చేస్తున్నారు. ధర నిర్ణయం తదుపరి రైతులు, గుత్తదారులు కాయలనుతెంపుకొని వ్యాపారుల వద్దకు తీసుకొని వస్తుండగా, కాయ చిన్నగా ఉందని, పగిలినదని, తేమ ఉందని చెబుతూ తక్కువ రేటుకు కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

మొదట దర ఎక్కువగా.. మొదట బెంగన్ పల్లి కిలోకు వంద నుండి 105వరకు శుక్రవారం వరకు 40 నుండి 45 వరకు దర పలుకుతుంది.

రాటన్, చూట్ ల పేరుతో రైతులను మోసం.. మామిడి వ్యాపారులు రైతులుతెచ్చిన మామిడి కాయలు మొదట మంచి కాయలకు అరోజు పలికే రేటు పెట్టి, మిగత కాయలు రాటన్, చూట్, చిన్న కాయ, పగిలినది అంటు 10 నుండి 20 రూపాయలకే కిలో చొప్పున కొనుగోలు చేస్తున్నారు. అంతే కాకుండా రైతుల వద్దనే 5 శాతం కమిషన్ కట్ చేస్తున్నారు. ఇ నేనథ్యంలో మామిడి రైతులు వారు తెచ్చిన కాయలలో 50 శాతం వరకు నష్ట పోతున్నట్లు అవేదన వ్యక్తం చేస్తున్నారు. కమిషన్ ఎజెంట్లు, ట్రేడర్స్, వ్యాపారులు కలిసి రైతులను అన్ని విదాలుగా మోసం చేస్తున్నారని మామిడి రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఓపెన్ మార్కెట్ చేశారు : ఈ సంవత్సరం మామిడి మార్కెట్‌నే కాయ కొనుగోలు ఓపెన్ మార్కెట్ చేశారు కాని అనుకున్నంత రైతులకు లాబాలు రావడం లేదని రైతులు పేర్కొంటున్నారు. తరుగు పేరుతో కాయను మూడు రకాలు గా తీసి వేయడం తో చాల నష్ట పోతున్నామని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

మార్కెట్ ఫీజ్ హుష్‌కాకే ?

కోట్ల రూపాయల వ్యాపారం నిర్వహించబడుతున్నా మార్కెట్‌కు మాత్రం అనుకున్న స్థాయిలో రుసుము రావడం లేదు వంద కోట్ల కోమామిడి కాయలు వ్యాపారులు క్రయ విక్రయాలు జరుతున్నారు. కాగా మార్కెటింగ్‌శాఖ నిబంధనల ప్రకారం నరుకు కొనుగోలు విక్రయంపై సుంకం మార్కెట్‌కు చెల్లించాల్సి ఉంటుంది. అయితే వ్యాపారుల నుండి సుంకం వసూలు సరిగా అవుతున్న దాఖలాలు లేవు. గతం లో కూడ దాదాపు కోట్ల రూపాయల వ్యాపారం సాగిన మార్కెట్‌కు వచ్చిన ఆదాయం అతితక్కువగా ఉండటం గమనార్హం. ఈ లెక్కల ప్రకారం గమనిస్తే మార్కెట్ ఫీజు హుష్‌కాకే అవుతోందన్న విషయం స్పష్టమవుతోంది.

మార్కెట్‌లో సమస్యలు, అసౌకర్యాలు : వందల కోట్లు కోట్ల రూపాయల వ్యాపారం నిర్వహించబడుతున్న జగిత్యాల మామిడి మార్కెట్‌లో సమస్యలు తిష్టవేశాయని చెప్పక తప్పదు. దేశంలోని వివిధ ప్రాంతాలకు సరుకు వెలుతున్నా ఇక్కడ మాత్రం రైతులు, వ్యాపారులకు ఇబ్బందులు తప్పడం లేదు. పలు రాష్ట్రాల నుండి కార్మికులు వారి పిల్లలు సుమారు 1000 మంది వరకు వస్తుంటారు వారికి ఎలాంటి సౌకర్యాలు లేక పోవడం గమనార్హం. మంచినీటి సౌకర్యాలు మౌళిక వసతులు లేకపోవడం తో తీవ్రిబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా రైతులకు తాగునీరు, సేదా తీనుకోవడానికి షెడ్లు లేకపోవడంతో దూర ప్రాంతాలనుండి వచ్చిన రైతుల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.మామిడి మార్కెట్‌లో సౌకర్యాలు నెలకొల్పి, వ్యాపారులు రైతుల వద్దనుండి రాటన్, చూట్, చిన్న కాయలు, కటింగ్‌ల పేరుతో రైతులను నష్టపరుచకుండా చేడాలని మామిడి రైతులు అధికారులను కోరుతున్నారు.

# జిల్లా అధికారులతో ఫ్లయింగ్ స్కాడ్ ఏర్పాటు చేయాలి

మొదటి పేజీ తరువాయి...

శనివారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లా కలెక్టర్‌లతో గ్రూప్ వన్ పరీక్షల కేంద్రాలలో మౌళిక వసతులు కల్పించాలని సమీక్ష సమావేశం చైర్మన్ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మట్లాడుతూ జిల్లాలోని పరీక్ష కేంద్రాలకు ఇంచార్జీలను నియమిచాలని,జిల్లా అధికారులతో ఫ్లయింగ్ స్కాడ్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌లకు సూచించారు.ఆర్టిసి అధికారులతో మాట్లాడి అభ్యర్థులకు ప్రయాణంకు బస్సుల కొరత కల్గుకుండా చూడాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రశ్న ప్రతాల తరలింపు సమయంలో పోలీస్ బందోబస్తు ఉండాలని, ప్రశ్న ప్రతాల ఓఎంఆర్ షీట్‌లో భద్రతకు స్ట్రాంగ్ రూం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అభ్యర్థుల బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకునేందుకు వీలుగా అవసరమైన రిజిస్ట్రేషన్ కౌంటర్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ జిల్లా లో 4699మంది అభ్యర్థుల కోసం 15 పరీక్షా కేంద్రాలను సిద్దా చేశామని,సిసి కెమారాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులకు అవసరమమైన మౌళిక



వసుతులను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పి అఖిల్ మహజన్, అదనపు ఎస్పి చంద్రయ్య, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, అధికారులు పాల్గొన్నారు.

# టీఎస్ స్థానంలో టీజీ తక్షణమే అమలు

మొదటి పేజీ తరువాయి..

జిల్లాలో ఒకప్పై అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, ఏజెన్సీలు, పబ్లిక్ సెక్టార్ యూనిట్లు, ఏజెన్సీలు, స్వయంప్రతిపత్తి గల సంస్థలు, కార్పొరేషన్లు, వెబ్‌సైట్‌లు, ఆన్‌లైన్ ఫ్లాట్‌ఫారమ్‌లు.. ఏదైనా ఇతర అధికారిక కమ్యూనికేషన్‌లు సైతం తెలంగాణ కోడ్‌ను టీఎస్ బదులుగా టీజీని వాడాలని కలెక్టర్ కోరారు. లెటర్ హెడ్లు, రిపోర్టులు, నోటిఫికేషన్లు, అధికారిక వెబ్ సైట్లు, ఆన్లైన్ ఫ్లాట్ ఫార్మ్స్, పాలసీ పేపర్లు, జీవోలు, ఇతర అధికారిక కమ్యూనికేషన్లన్నింటిపై టీఎస్ స్థానంలో టీజీగా మార్చాలని పేర్కొన్నారు. శాఖలు ద్వారా భవిష్యత్తులో నిర్వహించే ఉత్తర, ప్రత్యుత్తరాలలో టీఎస్‌కు బదులుగా టీజీని ముద్రించాలని సూచించారు. ఈ మేరకు తీసుకున్న చర్యలపై ఈనెల 25వ తేదీలోపు అన్ని శాఖల జిల్లా అధికారులు తగిన నివేదికలు పంపాలని, ఆ నివేదికలు క్రోడీకరించి ప్రభుత్వానికి పంపనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## ప్రేమ పేరుతో యువకుడిని మోసంచేసిన గాజువాక యువతి



మొదటి పేజీ తరువాయి..

యువతిపై చర్యలు తీసుకోవాలని తిమ్మాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన యువకుడి తండ్రి మాదనమల్లయ్య వివరాల్లోకి వెలితే..తిమ్మాపూర్ మండల కేంద్రానికి చెందిన మాధన నాగరాజు (27) అనే యువకుడు గత కొంతకాలంగా కమల ప్రియా సంద్యారాణీ అనే యువతితో వైజాగ్ ఇషా పౌండేషన్ లో కలిసి ఇద్దరు ప్రేమించుకున్నారు.కలిసిన 6 నెలల కాలంలో పెళ్లి చేసుకుందామని నిర్ణయించుకున్నారు.విశాఖపట్నం జిల్లా గాజువాక నియోజకవర్గంలోని ఓ గ్రామానికి చెందిన కమల ప్రియా సంద్యారాణి అనే యువతి పెళ్లి చేసుకుంటానంటూ దాదాపు 16 లక్షల రూపాయల వరకు తన అకౌంట్లో వేయించుకుంది.యువకుడికి తెలియకుండానే అమ్మాయి ఆస్ట్రేలియావెళ్లడంతో మనస్తాపం చెందిన యువకుడు పురుగుల మందు సేవించి హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు.న్యాయం చేయాలని యువకుని తండ్రి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.యువకుని తండ్రి మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరక కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎల్ యం డి ఎస్సై చేరాలు తెలిపారు.

# గుప్తనిధుల కలకలం

మొదటి పేజీ తరువాయి...

గామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మానకొండూర్ గ్రామ శ్రీవెంకటేశ్వర ఆలయం శ్రీనివాస్‌నగర్ గ్రామంలోని గుట్ట ప్రాంతంలో ఉన్న దేవాలయం తాళం పగలకొట్టి దేవాలయంలో ముఖద్వారానికి ఎడమవైపు గుర్తు తెలియని వ్యక్తులు గుప్తనిధులకోసం తవ్వకాలు చేపట్టిన సంఘటన మండలంలో చర్చనీయాంశంగా మారింది. శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ జాతర ఈనెల 23న జరగనుంది. జాతరకు ఆలయాన్ని ముస్తాబు చేసేందుకు శుక్రవారం రోజు ఆలయ పూజారి, ఆలయ ఈవో దేవాలయానికి చేరుకొని చూడగా ముఖద్వారం తలుపులు తాళం పగలగొట్టి కనిపించడంతో దేవాలయంలోకి వెళ్లి చూడగా ఆలయంలో ముఖద్వారానికి ఎడమవైపు తవ్వకాలు చేపట్టినట్లు ఆనవాళ్లు కనిపించాయి. దీంతో ఆలయ ఈవో, పూజారి మానకొండూర్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గుప్తనిధులకోసం తవ్వకాలు గతంలో కూడా జరిగిందని గ్రామస్తులు అంటున్నారు.



# చందుర్తి పోలీస్ స్టేషన్‌లో పురుగుల మందు డబ్బాతో యువకుడు ఆత్మహత్యాయత్నం





చందుర్తి, ప్రభాతవార్త.

పోలీసులు వేధిస్తున్నారంటూ చందుర్తి పోలీస్ స్టేషన్‌లో ఎన్గల్ గ్రామానికి చెందిన మ్యాకల జలంధర్ అనే యువకుడు పురుగుల మందు డబ్బాతో శనివారం సాయంత్రం ఆత్మహత్యకు యత్నించాడు. బాధితుని కథనం ప్రకారం ఎన్గల్ గ్రామంలో ఇళ్ల స్థలాల సరిహద్దు వివాదం గత ఎనిమిది మాసాలుగా కొనసాగుతుంది. అప్పుడే పోలీసులను ఆశ్రయించగా గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ చేసుకోవాలని సూచించారు. పంచాయతీ పెద్దల తీర్మాణాన్ని వ్యతిరేకిస్తూ మల్లేశం తిరిగి నవంబర్‌మాసంలో పోలీసులను ఆశ్రయించాడు. ఇరువురి మధ్య సయోధ్య కుదిర్చేందుకు యత్నించినప్పటికీ వినిపించుకోలేదు. పంచాయతీ పెద్దల తీర్మాణానికి కట్టుబడి ఉంటానని జలంధర్ పోలీసుల ఎదుట వాపోయిన, పెద్ద మనుషులు అందరిపై కేసు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు. జనవరి మాసంలో జిల్లా ఎస్పీకి ఠాణా దివాస్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో కొన్ని రోజుల వివాదం సద్దు మణిగింది. తిరిగి నెల రోజుల నుంచి పలు మార్లు జలంధర్‌ను పోలీసు స్టేషన్లకు పిలిపిస్తూ కేసు నమోదు చేస్తామంటూ పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్న కానిస్టేబుల్‌తోపాటు సిబ్బంది వేధిస్తున్నారంటూ ఏప్రిల్ 8వ తేదీన జిల్లా ఎస్పీని కలిసి తమ గోడును మళ్లీ వెల్లిబుచ్చుకున్నారు. విచారణ చేపట్టాలని చందుర్తి సి వెంకటేశ్వర్లుకు ఆదేశాలు జారీ చేయడంతో ఎన్గల్ గ్రామానికి వెళ్లి విచారణ చేపట్టారు. ఎవరి హద్దుల్లో వారే ఉండాలని ఆదేశించారు. కానీ మళ్లీ మధ్యలో ఎస్ఐ జలంధర్‌ను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి సాయంత్రం వరకు ఉంచుకొని వదిలేశారని, తమకు న్యాయం జరగడం లేదని ఏప్రిల్ 25న తిరిగి ఎస్పీకి ఫిర్యాదు చేశారని తెలిపారు. దీంతో స్థల విషయంలో మళ్లీ మళ్లీ ఎస్ఐ పిలిపిస్తూ వేధిస్తున్నాడని ఆరోపించారు. ఎదుటి ఫిర్యాదు దారుడు పిలిపించి ఇబ్బందులు పెడుతున్నాడని, తాము ఎన్నిసారుల ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వాపోయారు. శనివారం ఉదయం 8గంటల ప్రాంతంలో తమను పోలీస్ స్టేషన్‌కు పిలిపించుకోగా, మల్లేశం పనులు చేయించేందుకు ఇసుక పోయించి పనులు చేసేందుకు సిద్ధమయ్యాడని, తాము ఇంటికి వెళ్లగానే ఇసుక కనిపించడంతో తల్లి ఎల్లవ్వతో చెల్లి పావనితో కలిసి జలంధర్ పురుగుల మందు డబ్బాను వెంట తీసుకొని పోలీస్ స్టేషన్‌లో ప్రత్యక్షమయ్యాడు. కవర్లో పురుగుల మందు డబ్బాతో పోలీస్ స్టేషన్‌కు వెళ్లే ప్రయత్నం చేయగా, అనుమానం వచ్చి అక్కడే ఉన్న హెడ్ కానిస్టేబుల్ రంగ స్వామి అడ్డుకునే ప్రయత్నంలోనే కవర్ డబ్బాను తీసి తాగేందుకు ప్రయత్నించే క్రమంలో పోలీసులు అడ్డుకొనే క్రమంలో జలంధర్ చేతిలో ఉన్న పురుగుల మందు డబ్బా కింద పడటంతో ప్రమాదం తప్పింది. ఆరు మాసాల పోలీసులు వేధిస్తున్నారని ఆరోపిస్తూ తాము చచ్చేందుకు సిద్ధమైనమంటూ జలంధ్ తల్లి ఎల్లవ్వ, చెల్లి పావని బోరున విలపించారు. సిఐ వెంకటేశ్వర్లు ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేపడుతామని హామీ ఇచ్చారు. ఈ విషయమైన ఎస్ఐ శ్రీకాంత్‌ను వివరణ కోరగా, తాము ఎవరిని వేధించడం లేదని, చట్ట ప్రకారమే ముందుకు సాగడం జరుగుతుందని అన్నారు.

## నేరాలు-దారుణాలు

### భూవివాదంలో నలుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు ?

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని పట్టణంలో ఓ భూవివాదంలో సూత్రదారులైన నలుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గత కొంత కాలంగా భూ వివాదాలు ఎన్ని జరుగుతున్న సరైన విచారణ జరగక చాలా మంది అన్యాయానికి గురవుతున్నారని ఆరోపణలు వస్తున్న దరిమిలా పోలీసు అధికారులు ఈ భూవివాదాలు సృష్టించి నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. ఇటీవలి కాలంలో కొన్ని వివాదస్పదమైన భూములను కొనడం, అందులో సెటిల్‌మెంట్లు చేయడంలో ఆరి తేరిన వివాదాస్పదమైన వ్యక్తులను పోలీసులు విచారణ నిమిత్తం అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. ఈ నలుగురు వ్యక్తులకు పట్టణంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకుల మద్ధతు ఉన్నట్లుగా చెప్పుకుంటున్నారు. మొత్తం మీద ఈ నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం గోదావరిఖని పట్టణంలో సంచలనంగా తయారైంది. ఇది ఇలా ఉండగా, నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నది ఉన్నత పోలీసు అధికారికి చెందిన ప్రత్యేక బృందంగా తెలుస్తుంది.

### రుద్రంగిలో చిరుతపులి కలకలం

రుద్రంగి, మే 18, ప్రభాతవార్త :





రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలకేంద్రంలోని నల్ల గుట్ట ప్రాతంలో చిరుతపులి సంచరిస్తున్నట్లు స్థానికులు ఆనవాళ్ళు కనుగొన్నారు. మండలకేంద్రానికి చెందిన చిట్టాపురం గంగధర్ అనే రైతు నల్లగుట్ట ప్రాతంలో తన వ్యవసాయ పొలం వద్ద గుడిసేలో కట్టేసి ఉన్న గేదె దూడపై శుక్రవారం రాత్రి సమయంలో చిరుతపులి దాడి చేసి చంపినట్లు రైతు తెలిపాడు. గుడిసె చుట్టూ చిరుత నడిసిన కాలి వెలిముద్రలు కనిపించగా, సంవత్సరం పాటు కాపాడుకున్న లేగా దూడను చిరుత చంపడంతో రైతు ఆవేదనకు గురయ్యాడు. నల్లగుట్ట ప్రాంతంలో చిరుతపులి సంచరిస్తుండం రుద్రంగిలో కలకలం రేపగా, ఈ ప్రాంత రైతులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

## తడిసిన వరి దాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి

బిజెపి మండల అద్యక్షులు రేకులపల్లి రవీందర్ రెడ్డి

కొడిమ్యాల,ప్రభాతవార్త :

రైతు సమస్యలపై బిజెపి రణభేరి కార్యక్రమంలో భాగంగా బిజెపి జాతీయ ప్రదాన కార్యదర్శి బండి సంజయ్ సూచన మేరకు శనివారం కొడిమ్యాల మండల కేంద్రంలోని వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక బిజెపి నాయ కులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అద్య క్షులు రవీంధర్ రెడ్డి మాట్లాడుతూ గత వారం నుండి వడగాలుతో కురుస్తున్న అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రాల్లో తడిసిపోయిన వరి దాన్యాన్ని వెంటనే కొనగోలు చేసి కొనుగోలు వేగవంతం చేయాలని లేని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున నిరసన తెలియజేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి నాంపల్లి మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, బిజెపి మండల నాయకులు మచ్చ



రాజు, అంకం మహేంధర్, బండారి నరేష్, మంచాల భూమేష్, భోగ రాకేష్, రాజు, రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### రైతుల ఆందోళనను అడ్డుకున్న పోలీసులు

చందుర్తి, ప్రభాతవార్త.



వరి ధాన్యం కొనుగోలులో జాప్యాన్ని నిరసిస్తూ చందుర్తి మండలంలోని రామన్నపేట గ్రామానికి చెందిన రైతులు చందుర్తి మండల కేంద్రంలో ఆందోళన చేయడానికి శనివారం వస్తుండగా, పోలీసులు రామన్నపేట గ్రామ శివారులో అడ్డుకున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న చందుర్తి ఎస్ఐ సిహెచ్. శ్రీకాంత్ మార్గం మధ్యలో రైతులను అడ్డుకొని వారిని సముదాయించి వెనక్కి పంపారు. దీంతో రైతులకు పోలీసులకు మధ్య కొద్ది సేపు చిన్నపాటి వాగ్వాదం చోటు చేసుకుంది. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ రైతులు తమ ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్యను పరిష్కరించుకోవాలని అన్నారు. తాము కూడా అధికారులతో మాట్లాడి ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

### నాగంపేటలో శ్రీ లక్ష్మినర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు

కల్యాణ మహోత్సవానికి ముస్తాబయిున ఆలయం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలోని శ్రీ లక్ష్మినర్సింహస్వామి బ్రహ్మోత్సవాలకు ఆలయం ముస్తాబయింది. 20వ వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం నుండి మొదలుకొని మూడు రోజుల పాటు జరిగే స్వామివారి బ్రహ్మోత్సవాలకు ఆలయాన్ని రంగు రంగుల విధ్యుత్ ధీపాలతో అలంకరించారు. మొదటి రోజు స్వామివారి అభిషేకం, రెండవ రోజు దేవతా పూజ, అంకురార్పణ, ధ్వజ ప్రతిష్ట, హోమం, మూడవ రోజు మంగళవారం శ్రీ లక్ష్మినర్సింహ స్వామివారి కల్యాణమహోత్సవం నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని గ్రామంలో జాతర సందడి నెలకొనివుంది. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యం కల్గకుండా ఆలయ కమిటి, గ్రామస్థులు దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

### అబుదాబి ఆలయంలో ఆది శ్రీనివాస్ పూజలు

చందుర్తి, ప్రభాతవార్త.



ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అబుదాబి హిందూ ఆలయంలో శనివారం పూజలు చేశారు. అన్ని హంగులతో నిర్మించిన ఆలయంలో పలు దేవతలను ప్రతిష్టించారు. ఈ ఆలయాన్ని ఆది శ్రీనివాస్ సదంర్శించి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఐలు మోతే బాబు, కటకం రవి, తిరుపతి తదితరులు ఆది శ్రీనివాస్‌కు ఆలయ ప్రాముఖ్యతను వివరించారు.

### ఘనంగా వాసవి మాత జయంతి

గొల్లపల్లి,ప్రభాతవార్త :



వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి మాత జయంతి వేడుకలు మండల కేంద్రం లోని వైశ్యభవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి మాత ఆలయంలోని గౌరి పూజ, కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం సంఘ సభ్యులకు తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బొల్లం రమేష్, వైశ్య సంఘం, పట్టణ అధ్యక్షులు అనంతుల భూమయ్య, ప్రదాన కార్యదర్శి వెలిచాల బుచ్చయ్య, కోశాధికారి పల్లెర్ల గంగాధర్, దొంతుల రాజేశం, పల్లెర్ల వీరేశం, పట్టణ ప్రధాన కార్యదర్శి వెలిచాల బుచ్చయ్య, ఉపాద్యాక్షులు పాత సంతోష్, కోశాధికారి పల్లెర్ల గంగాధర్, దొంతుల రాజేశం, పల్లెర్ల వీరేశం, ఎర్ర మల్లేశం, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సమ్మెలో పాల్గొనకండి

**- జీఎం ఎన్ సుధాకర్ రావు**



**రామగిరి-ప్రభాతవార్త:** సింగరేణి భూనిర్వాసితుల వాహన యజమానులు తమ సమస్యలు పరిష్కరించని యెడల వారి అసోసియేషన్ ఈనెల 20వ తేది నుండి సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో రామగుండం-3 మరియు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల సింగరేణి యాజమాన్యం స్థానిక అద్దె వాహన యజమానులతో జీఎం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జీఎం ఎన్ సుధాకర్ రావు పాల్గొని మాట్లాడుతూ లోక్‌సభ,గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వాహన యజమానులు సమ్మెలో పాల్గొనడం చట్ట వ్యతిరేకమని,కావున సమ్మెలో పాల్గొనకూడదని తెలియజేశారు.దీనికి అద్దె వాహన యజమానులు సహకరించి యధావిధిగా వాహనాలు నడపాలని కోరారు.

# కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల అవస్థలు పట్టావా..?

**మల్యాల, ప్రభాత వార్త:** మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడుతున్న అవస్థలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బిజెపి నాయకులు ఆరోపించారు. శనివారం మల్యాల మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు వెళ్ళి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.... అకాల వర్షాల వల్ల వరి ధాన్యం తడిసి ముద్దాయిందని, కొనుగోళ్ళలో తీవ్ర జాప్యం జరగడం వల్ల రైతులు కేంద్రాల వద్దనే పడికాపులు కాస్తున్నారని అన్నారు. కేంద్రాలు ప్రారంభించి 50 రోజులు గడుస్తున్నా ఇంత వరకు 25 శాతం కొనుగోలు కూడా పూర్తి కాలేదని, ఒక పక్క రైతులను తరుగు పేరిట, తాలు పేరిట మిల్లర్లు దోచుకుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. ధాన్యం తరలించడానికి లారీలను సమకూర్చడంలో విఫలం కావడం వల్ల మిల్లులకు తరలించేంత వరకు వాటి బాధ్యత రైతులది కావడం వల్ల వారు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు జరిపి తరలించే ఏర్పాట్లు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చైతన్య, మండల బిజెపి అధ్యక్షులు నేరెళ్ళ శ్రావణ్, ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేశం, నలుగోండ సురేష్, మహిళ మోర్చా అధ్యక్షులు కటకం లత, రమ, చక్రం, జవాజి రాజ్ కుమార్, నీలం రవి, బండారి రాజు, నల్గొండ అంజి, గోపిరెడ్డి, నల్ల జీవన్, సంకుర్తి వేణు, ఆనందం మహేష్, సునంద పాల్గొన్నారు.



# డీలర్ల వద్దే వరి సీడ్ కొనుగోలు చేయాలి

**ఇల్లంతకుంట, మే 18, ప్రభాతవార్త :** లైసెన్సు ఉన్న డీలర్ల వద్దనే వరి సీడ్ కొనుగోలు చేయాలని ఇల్లంతకుంట మండల వ్యవసాయ అధికారి సురేష్ రెడ్డి రైతులకు సూచనలు చేశారు. ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. డీలర్లు కాకుండా ఇతరులు వరి సీడ్ అమ్మకాలు చేస్తే వారి వద్ద సీడ్ కొనుగోలు చేయవద్దని ఆయన రైతులకు తెలిపారు. లైసెన్స్ డీలర్లు కాని వారే నాసిరకం సీడ్ అమ్మకాలు చేస్తుంటారని రైతులు అలాంటి వారి వద్ద వరి సీడ్ కొనుగోలు చేయవద్దని రైతులు జాగ్రత్తగా ఉండాలని ఆయన తెలిపారు. డీలర్ల వద్ద కొనుగోలు చేసిన సీడ్‌కు రసీదు తీసుకోవాలని కొంత సీడ్ సేవ్ చేసి పెట్టాలని రైతులకు సూచించారు. కొనుగోలు చేసిన సీడు ఒకవేళ నాసిరకం అని తేలితే అప్పుడు రసీదు సేవ్ చేసిన సీడు ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. మండలంలో ఎవరైనా నాసిరకం సీడ్ అమ్మకం చేసినుట్ట ఉంటే వారిపై చర్యలు తీసుకోపడతాయని వ్యవసాయ అధికారి హెచ్చరించారు.



# న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు



**కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:** మండలంలోని కల్లూర్ గ్రామంలో కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జి కె. పావని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సివిల్ జడ్జి కె.పావని మాట్లాడుతూ భూమి కొనుగొలు విషయంలో జాగ్రత్తలు పాటించి ఆ యాజమాని యొక్క భూమి రికార్డులను పరిశీలించి భూమి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.పలు చట్టాలపై అవగాహణ కల్పించారు. ఈ సదస్సులో బార్ అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్ రావు, కోశాధికారి చిలువేరి రాజశేఖర్,న్యాయవాదులు కే. సదశివరాజు, కొంపెల్లి సురేష్, సూర్యనారాయణ, వివేక్, మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బిల్లులు చెల్లింపులేక అగిన అభివృద్ధి పనులు

**- పట్టించుకోని ప్రజా ప్రతినిధులు అధికారులు - ఇబ్బందుల్లో ప్రజలు**
**- అసంతృప్తిగా అభివృద్ధి పనులు - నిత్యం రోడ్డు ప్రమాదాలు**

**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణాన్ని అభివృద్ధి పరుచాలనే లక్ష్యంతో చేపట్టిన సెంట్రల్ లైటింగ్ అభివృద్ధి పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. పట్టణంలోని గుమ్లాపూర్ ఎక్స్ రోడ్ నుండి మర్లవాడ వరకు ఈ సెంట్రల్ లైటింగ్ నిర్మాణ పనులను శాసన సభలకు ఎన్నికల ముందుగా అప్పటి ప్రభుత్వం హడవిడిగా పనులను చెపట్టింది. రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజి పనులు పూర్తి అయినాయి. కొన్ని చోట్ల డ్రైనేజి పనులు కొందరి పలుకుబడి వలన కోర్టు ను సంప్రదించడం వల్ల ఆగిపోయాయి. 33 కోట్లతో పట్టణంలో సెంట్రల్ లైటింగ్, రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజి పనులు విద్యుత్ టవర్ల నిర్మాణము ఇరుపక్కల తారు రోడ్డు నిర్మాణము, చేసేందుకు కాంట్రాక్టర్‌కు ఒప్పందం కుదిరినది. రోడ్డుకు ఇరువైపులా పనులు పూర్తి అయినాయి. ఇప్పటి వరకు సదరు కాంట్రాక్టర్ 12 కోట్ల వరకు అభివృద్ధి పనులను చేశారు. వీటిలో డ్రైనేజి నిర్మాణ పనులు ఎక్కువ సమయం పడుతుంది. వీటి నిర్మాణం పూర్తి అయినది. ప్రస్తుతం అర్ధాంతరంగా నిలిచిన పనులు ప్రభుత్వం బిల్లులు మంజూరు చేస్తే మూడు నుండి నాలుగు నెలల్లో పూర్తి అయ్యే అవకాశం ఉంది. పనులు చెపట్టిన నుండి సదరు కాంట్రాక్టుదారునకు ఒక దఫా రెండుకోట్లు, మరోదఫా మూడు కోట్లు మాత్రమే బిల్లులు చెల్లించారు. 12 కోట్లకు పైగా పనులు పూర్తి అయ్యాయి. ప్రభుత్వంకు 7కోట్లకు పై చిలుకుబిల్లులు రావాలని ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపించారు. గత 7,8 నెలలుగా ఒక్క రూపాయి చెల్లింపు జరగకపోవడంతో అభివృద్ధి పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి రోడ్డు నిర్మాణ పనులు మధ్యలో అగిపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. డివైడర్ల వద్ద పూర్తి పనులు కాకపోవడంతో సూచికలను ఏర్పాటు చేయకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. పనులు పూర్తి కాకపోవడంతో రోడ్డుపైనా చిరు వ్యాపారస్తులువారి వ్యాపారాలను నిర్వహించడంతో రోడ్డు సైతం ఇరుకుగా మారుతుంది. కొన్ని వ్యాపార సముదాయాల బోర్డులను నూతనంగా నిర్మించిన డ్రైనేజి నిర్మాణం పైన, రోడ్డుపైన ఏర్పాటు చేయడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రోడ్డుకు ఇరువైపులా 50 ఫీట్లతో 100 ఫీట్ల రోడ్డును నిర్మిస్తున్నారు. పనులు అర్ధాంతరంగా అగిపోవడంతో రోడ్డుపై కొంత తారు, మరికొంత మట్టి రోడ్డు ఉండడంతో ప్రమాదాలకు నెలవుగా మారుతుంది. రాష్ట్ర ప్రభుత్వం బిల్లులను చెల్లిస్తే అభివృద్ధి సత్వరం జరిగే అవకాశం ఉంది.



# మే 31లోగా విదేశీ విద్యానిధికి దరఖాస్తుల ఆహ్వానం

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** 2024-25 సంవత్సరానికి పెద్దపల్లి జిల్లాలోని విదేశాలోల చదివే గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు ఉపకార వేతనానికి మే 31లోగా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి డి.జనార్ధన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన అర్హులైన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు ఈ నెల 31లోగా హెచ్‌టిటిపి://ఓవరసీస్.ట్రైబల్.జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో కోరారు.

# సింగరేణి ఆర్జీ I జిఎంకు సిఎంఓఎఐ వినతి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ1 జిఎం చింతల శ్రీనివాస్‌కు సింగరేణి కోల్‌మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఇండియా (సిఎంఓఎఐ) ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఎస్‌టిపిపి ఇంజనీర్ కిరీటీ ఎస్‌ఈ (ఈఅండ్‌ఎం) ఈనెల 17న పని ఒత్తిడి, విజిలెన్స్ అధికారుల ఎంక్వయిరీ వలన మరణిస్తున్నట్లు నోట్ రాసి చనిపోయాడని, అధికారుల సంఘం తరుపున దీన్ని తీవ్రంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. సరైన వసతులు లేకున్న సంస్థ కోసం అహర్నిషలు శ్రమిస్తున్న అధికారుల పరిస్థితిని అర్థం చేసుకోకుండా, చేస్తున్న అనాలోచిత చర్యల వలన అధికారుల ఆత్మ విశ్వాసం దెబ్బ తిని సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకతలపై కూడా ప్రభావం పడే అవకాశ ఉందని, వెంటనే ఈ విషయంపై విచారణ జరిపించి, తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే సుదీర్ఘ కాలంగా విజిలెన్స్ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న వారిని ట్రాన్స్‌ఫర్ చేయాలని ఈ వినతి ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం రాంమోహన్, సిఎంఓఎఐ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు పొనగోటి శ్రీనివాస్, ఆర్జీ 1 ఏరియా అధికారుల సంఘం సభ్యులు ప్రెసిడెంట్ మల్లేశం, వైస్ ప్రెసిడెంట్ పెరుమాళ్ల శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ మల్లేష్, జాయింట్ సెక్రటరీలు రావుల దామోదర్, అన్వేష్, అధికారులు ఏజంట్ చిలుక శ్రీనివాస్, ప్రాజెక్ట్ అధికారి చంద్రశేఖర్, చిలక శ్రీనివాస్, సాంబ శివ రావు, కట్ట శ్రీధర్, సీనియర్ పిఓ శ్రవణ్ కుమార్, హనుమంత రావు తదితరులున్నారు.

# ఆర్డీవోకు సీనియర్ సిటిజెన్స్ అభినందనలు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆధ్వర్యంలో సీనియర్ సిటిజెన్లకు ఓటేసేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన ఆర్డీవో పి.మధుసూదన్‌ను ఆర్డీవో చాంబర్లో కలిసి తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం పిలివు పత్రిక అందించి సీనియర్ సిటిజెన్స్ జిల్లా అద్యక్షుడు హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ నడవలేని అనారోగ్యంతో బాధ పడుతున్న 85 ఏళ్ల వయోవృద్ధులకు ఇంటి నుంచే ఓటు హక్కు 100 శాతం కల్పించిన పోలింగ్ రోజు వృద్ధులకు అంగ వైకల్యం గల వారికి వీల్‌చైర్‌తో పాటు ప్రత్యేక క్యూ తదితర సౌకర్యాలు కల్పించడం పట్ల తమ అసోసియేషన్ తరపున ఆర్డీవోకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షుడు హరి అశోక్‌కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెలుముల ప్రకాష్‌రావు, ఉపాద్యాక్షులు బొల్లం విజయ్, పి.హన్మంత్‌రెడ్డి, ఎండి యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.అశోక్‌రావు, సత్యనారాయణ, జగిత్యాల పట్టణ కార్యదర్శి మానాల కిషన్,కోశాధికారి సింగం గంగాధర్,చిట్ల గంగాధర్, కందుకూరి సత్యనారాయణ, చిట్ల వెంకన్న,మహిళా ప్రతినిధులు, గంగం జలజ, బొబ్బాటి కరుణ, జిల్లా డివిజన్ పట్టణ ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఎప్‌సెట్ ఫలితాలలో "అల్ఫోర్స్" ఘనవిజయం

- డాక్టర్ వి.నరేందర్ రెడ్డి







**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఈఏపీసీఈటీ–2024 ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసి ఫలితాలలో "అల్ఫోర్స్" విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, అత్యద్భుత ర్యాంకులు సాధించారనీ అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తెలిపారు..శనివారం కరీంనగర్ అల్ఫోర్స్ విద్యాసంస్థలో ప్రెస్ మీట్ నిర్వహించి ర్యాంకులు సాధించిన విద్యార్థుల వివరాలు ఆయన వెల్లడించారు...అందులో వి.హాసిని 114, ఎన్.హేమంత్ 157, జి.శ్రీహాస్ 166, కె.సుప్రియ 296, ఎన్.జ్ఞానద 480, వి.శ్రీముఖి 568, ఎం.వర్షిత్ 575, జి.సాయిమంజునాథ్ రెడ్డి 610, పి.జ్యోతిర్మయిరెడ్డి 863, శ్రీ వెన్నెల 876, తేజస్విని 942, ఏ.శివవరుణ్ 973, సి.హెచ్.అనూహ్య 950, పి.శ్రీనాథ్ 986, మలిహాఫాతిమా 992వ ర్యాంకు సాధించారనీ తెలిపారు.. 16 మంది విద్యార్థులు 1,000 లోపు ర్యాంకు సాధించడం విశేషమన్నారు.. 39 మంది విద్యార్థులు 2,000ల లోపు ర్యాంకులు, 63 మంది విద్యార్థులు 3,000ల లోపు, 116 మంది విద్యార్థులు 5,000ల లోపు ర్యాంకులు సాధించి అల్ఫోర్ కీర్తి ప్రతిష్టలను దశదిశలా చాటారని తెలిపారు... తక్కువ మంది విద్యార్థులతో అత్యధిక అత్యద్భుత ర్యాంకులు సాదించడం "అల్ఫోర్స్"కు మాత్రమే సాధ్యమన్నారు... ఈ మధ్య ప్రకటించబడిన ఐఐటీ(మెయిన్) ఫలితాలలో కూడ "అల్ఫోర్స్" చారిత్రాత్మక విజయం సాదించిందన్నారు.. 45 మంది విద్యార్థులు ఐఐటీ(అడ్వాన్సె డ్)కు అర్హత సాధించడం"అల్ఫోర్స్" మరో సంచలనమన్నారు. పటిష్ట ప్రణాళికతో విద్యాబోదన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల కృషివల్ల "అల్ఫోర్స్" ఇంతటి ఘనవిజయాలు సాధించగలుగుతుందన్నారు.. రాబోయే ఐఐటీ (అడ్వాన్సెడ్), నీట్ ఫలితాలలో కూడ "అల్ఫోర్స్" మహోన్నత ర్యాంకులతో ముందంజలో ఉంటుందన్నారు.. ఈఏపీసీఈటీ–2024 ఫలితాలలో ర్యాంకులు సాదించిన "అల్ఫోర్స్" చిన్నారులను, వారి తల్లిదండ్రులను నేను మనఃస్పూర్తిగా అభినందిస్తున్నాననీ చెప్పారు. ఈ విజయానికి తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నని అన్నారు.

# కరీంనగర్ వార్త

## ఎప్‌సెట్ ఫలితాలలో శ్రీ చైతన్య విద్యాసంస్థల విజయకేతనం



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఎప్‌సెట్–2024 ఫలితాలను శనివారం ప్రకటించగా రాష్ట్రస్థాయిలో శ్రీ చైతన్య విద్యార్థులు అద్భుత ర్యాంకులు సాధించారు. అభిరామ్ 206, ధనుష్‌కుమార్ 566, మణిదీప్ రెడ్డి 751, వీరుకాక 10,000 లోపు ఇంజనీరింగ్, అగ్రికల్చర్ విభాగంలో 22 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించినందుకు శ్రీ చైతన్య చైర్మన్ రమేష్ రెడ్డి అభినందించారు. ఈ విజయ సాధనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా తోడ్పడిన శ్రీ చైతన్య ఆధ్యాపక బృందానికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, రాధాకృష్ణ, మోహన్‌రావు, ఎజిఎం శ్రీనివాస్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని హరిగోస పెడుతుంది

- కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు లేవు.. తడిసిన వడ్లన్నీ కొనాల్సిందే
- కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు





**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని అరగోస పెడుతుందని, నేటికీ కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు లేవని, అకాలకు కొనుగోలు కేంద్రాల్లో ఉన్న పంటను పాకాడుకోవడానికి అష్ట కష్టాలు పడుతున్నారని, కనీస వసతులు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, అందుకే తడిసిన వడ్లన్నీ కొనాల్సిందేనని బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు డిమాండ్ చేశారు. శనివారం కొత్తపల్లిలో వడ్ల కల్లాలను బీజేపీ శ్రేణులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వానికి రాజకీయాల మీద ఉన్న శ్రద్ధ వడ్ల కొనుగోలు మీద లేదని ఆయన మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాల్లేవన్నారు. రైతుల విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అవలంభించిన విధానాలు ఒక్కటేనని, దొందూ దొందేన్నారరు. పార్లమెంటు పరిధిలోని అనేక గ్రామాల్లో మండలాల్లో వడ్లు రాశులు పోసినా ఎవరూ కొనడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బోనస్ దేవుడెరుగు, ఎమ్మెస్పీ కంటే రూ.500 తక్కువగా దళారులకు అమ్మాల్సిన పరిస్థితిని చెక్కదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కదార్ల రతన్ కుమార్, వేముల అనిల్, జిట్టవేణి వేణు, యువ ప్రశాంత్, పొర్తి అనిల్, మహేష్, ప్రతాప్, ఆనందచారి, మల్లారెడ్డి, శ్రీనివాస్, సదానందం, తిరుపతి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు పక్రియ వేగవంతం చేయాలి





**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :** కాల్వశ్రీరాంపూర్ మండలంలోని వెన్నంపల్లి,మంగపేట,కూనారం గ్రామాల్లోని సొసైటీ,ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రాలను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు శనివారం సందర్శించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వడ్ల కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యాన్ని వారు పరిశీలించారు. లారీల కొరత లేకుండా చూస్తామని కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. తడిసిన ధాన్యన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులేవరు అధైర్యపడవద్దని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో 80 శాతం వడ్ల కొనుగోలు ప్రక్రియ పూర్తయిందని కొన్ని కొనుగోలు కేంద్రాల్లోనే వడ్లు మిగిలి ఉన్నాయని సెంటర్ నిర్వాహకులు కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. లారీల కొరుత లేకుండా చూస్తామని వారు హామీ ఇచ్చారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే ఎలాంటి కట్టింగ్ లేకుండా కొనుగోలు చేస్తుందని రైతులెవరు అధైర్య పడవద్దు అన్నారు. మిల్లర్లు కటింగ్ పెడతామంటే మిల్లర్లు చుట్టూ,సెంటర్ నిర్వాహకుల చుట్టూ రైతులు తిరగవద్దని మా దృష్టికి తీసుకు వస్తే ఎలాంటి కట్టింగ్ లేకుండా చూస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. వర్షాకాలంలో రైతులు పంట సాగు ముందుగా ప్రారంభించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు గాజనవేన సదయ్య,మండల యూత్ అధ్యక్షుడు శివరామకృష్ణ,నాయకులు దొంకెన మొగిలి,సాధనమైన కొమురయ్య, ఎండి ఖలీల్,రణవేన శ్రీనివాస్,బంగారు రమేష్,సబ్బని రాజమల్లు,కలవేన రాజయ్య, వెల్తూరి రమేష్,తదితరులు ఉన్నారు.

# తడిసిన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి

- బీజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్

**జమ్మికుంట, మే 18, ప్రభాతవార్త :** జమ్మికుంట పట్టణ వ్యాప్తంగా కొనుగోలు సెంటర్లలో అకాల వర్షాలతో తడిసిన మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బీజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే ఇష్టపరిహారం చెల్లించాలని రూ. 500 బోనష్ ప్రకటించాలని అన్నారు. అకాల వర్షాలతో రైతులు పండించిన ధాన్యం కొనుగలోఉ త్వరగా జరగకపోవడంతో ధాన్యం తడిసి ముద్దయి మొలకెత్తుతున్న నేటికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల సమీక్ష లేదని చిత్తశుద్ధి అంతకన్న లేదని ఆయన పేర్కొన్నారు. మొక్కజొన్న, వడ్ల కొనుగోలు సెంటర్‌కు వెళ్లి తడిసిన మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామిమేరకు ఎలాంటి కటింగ్‌లు లేకుండా తడిదాన్యం కొనుగలోఉ చేసి క్వింటాలుకు రూ. 500 బోనస్ ప్రకటించి నష్టపోయిన రైతులందరికి నష్టపరిహారం చెల్లించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజెపి నాయకులు కోర రవీందర్, పల్లపు రవి, ఠాగూర్ రాజేష్, మోతే స్వామి, అప్పం మధు యాదవ్, ఇటికల స్వరూప, ఎద్దుల పురం అశోక్, మేక సుధాకర్ రెడ్డి, కొమ్ము అశోక్, రావుల శ్రీనివాస్, ఠాగూర్ రాకేష్, మోడం రాజు, ఉడుగుల మహేందర్, అప్పల రవీందర్, కొండపర్తి ప్రవీణ్, సమ్మిరెడ్డి, ఎర్ర వెంకటేష్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్ల వార్త

## భూములు, ప్లాట్ల మార్కెట్ విలువ పెంపుదలను నిలిపివేయాలి

కోరుట్ల, ప్రభాతవార్త

కోరుట్ల పరిధిలోని స్థిరాస్తి కొనుగోలుదారులకు గానీ, వ్యాపారులకు గానీ గతం నుండి నేటి వరకు రిజిస్ట్రేషన్ విలువల విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతుందని, భూములు, ప్లాట్ల విలువ పెంపుదలను నిలిపివేయాలని కోరుతూ కోరుట్ల రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్‌కు వినతి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరుట్ల చుట్టు ప్రక్కల పట్టణ ప్రాంతాలైన మెట్‌పల్లి, జగిత్యాలలో లేని విధంగా రిజిస్ట్రేషన్ చార్జీలు ఎక్కువ ఉండడమే కాకుండా ప్రతిసారి అడ్డగోలుగా పెంచుతూ వచ్చారన్నారు. కోరుట్ల పరిధిలో ప్రస్తుత భూముల, ప్లాట్ల మార్కెట్ విలువ గజానికి కనిష్టంగా 4100ఉందని,



మార్కెట్ విలువ పట్టణ శివారు ప్రాంతాల్లో అసలుభూమి విలువ కన్న ఎక్కువగా ఉందన్నారు. ఈ విషయాన్ని గుర్తించి మరోసారి భూములు, ప్లాట్ల విలువ పెంచకుండా యధావిధంగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జంగంపల్లి రాజరెడ్డి, సిరిపురం లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు సలావొద్దీన్‌లతో పాటూ రియల్ ఎస్టేట్ వ్యాపారులున్నారు.

## జాతర,రథోత్సవం ఘనంగా నిర్వహించారు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని చిన్నమెట్‌పల్లి గ్రామంలో శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జాతర,రథోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ఉదయం నుండి భక్తులు స్వామి వారిని దర్శించుకొని అభిషేకం,హోమం, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నాదాన కార్యక్రమం, సాయంత్రం రథోత్సవం నిర్వహించారు. ఈ జాతరలో అలయ కమిటి,అన్నదాన కమిటి, భక్తులు, నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గీతా పఠనంతో మానసిక ప్రశాంతత

### ఉత్తమ గీతా ప్రబోధక్ చీలమంతుల ఛత్రపతి

కోరుట్ల, ప్రభాతవార్త



గీతా పఠనంతో మానసిక ప్రశాంతత కలుగుతుందని ఉత్తమ గీతా ప్రబోధక్ చీలమంతుల ఛత్రపతి అన్నారు. పట్టణంలోని త్రిశక్తి ఆలయంలో గీతా సత్సంగ్ ఆధ్వర్యంలో 76వ గీతా జ్ఞానయజ్ఞంలో భాగంగా శ్రీకిష్ణ పరమాత్ముని పుష్పార్చన నిర్వహించి 256 రకాల నైవేద్యాలను సమర్పించి భక్తులకు వితరణ చేశారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీమద్భగవద్గీత ప్రతి మానవుని జీవితానికి మార్గదర్శకంగా ఉంటుందని, ఈ గ్రంథం ప్రతి మనిషికి వ్యక్తిగత, సామాజిక ధర్మాలపై స్పష్టమైన దారి చూపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక సామాజిక వేత్త మంచాల జగన్, కట్కం గణేష్, కట్ట నారాయణ, అడ్వాల ప్రభాకర్, కోటగిరి పరమేశ్వర్, జనార్ధన్, రేగుల భూమానందం, పవన్, సత్సంగ్ సభ్యులు 5వందల మంది అభ్యాసకులు, భక్తులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన అవసరం

గొల్లపల్లి,ప్రభాతవార్త :



చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరమని జగిత్యాల రెండవ అదనపు జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ జె.వినిల్ కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రెడ్డి సంఘ భవనంలో శనివారం న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండవ అదనపు జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ మాట్లాడుతూ చట్టాల గురించి తెలిసినప్పుడే ఏదైనా సమస్య వచ్చినప్పుడు సరైన పరిష్కారం లభిస్తుందన్నారు. రాజ్యాంగ హక్కుల గురించి అవగాహన అవసరమని, మైనర్లకు వాహనాలు ఇవ్వడం నేరమని, ఇన్సురెన్స్, లైసెన్సు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.లక్ష్మారెడ్డి, న్యాయవాదులు నిఖిల్‌రెడ్డి, ఆదిత్య, విశాల్, కాసం ప్రవీన్, రఘునందన్, గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## కోరుట్లలో 5వేల ఇండ్లు ఇచ్చిన ఘనత రత్నాకర్‌రావుదే

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణంలోని నిరుపేదలకు 5వేల ఇండ్లు ఇచ్చిన ఘనత మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్‌రావుకే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను శనివారం పరిశీలించిన ఆయన మాట్లాడుతూ ఇక్కడి నుండి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన విద్యాసాగర్‌రావు పట్టణంలో కేవలం 80ఇల్లు అసంపూర్తిగా నివాసయోగ్యం కానివి నిర్మించినాడని, కనీస మౌళిక వసతులు కూడా లేవన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లలో నివాసం ఉంటున్న ప్రజలు తమ సమస్యలను కృష్ణారావుకు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, నాయకులు బాస రాజేష్, మేకల నర్సయ్య, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 20బీడీ యాజమాలతో చర్చలకు పిలుపు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని బీడీ పరిశ్రమలలో పనిచేస్తున్న టేకేదారులకు కమీషనర్ రేటు పెంపునకై ఈ నెల 20న నిజామాబాద్‌లో చర్చలకు ఆహ్వానించారని ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు సుతారి రాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీడీ పరిశ్రమలో పనిచేసే బీడీ టేకేదారులకు మార్చి నెలలో రెండేళ్ల క్రితం చేసుకున్న ఒప్పందం గడువు ముగిసినందున కమీషన్ రేటు తిరిగి పెంచాలని డిమాండ్ నోటీసు బీడీ యాజమానులకు ఇవ్వడంతో స్పందించిన బీడీ యాజమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జితేంద్ర బాయ్ పటేల్, కార్యదరి ధర్మేంద్రగాంధీ చర్చలకు సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో పలు బీడీ కంపెనీల టేకేదారులు బాపురపు సాంబయ్య, బలరాం, రమేష్, రవి, సత్తయ్య, నర్సయ్య, మల్లేశం, ప్రశాంత్, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బిబికె క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

గొల్లపల్లి,ప్రభాతవార్త :

మండలంలో భీమ్‌రాజ్‌పల్లి గ్రామంలో భీమ్రాజ్‌పల్లి బొమ్మెన కుమార్ క్రికెట్ టోర్నమెట్ (బిబికె) శనివారం నిర్వాహకులు బొమ్మన కుమార్ ఘనంగా ప్రారంభించారు. కీ.శే కంది లక్ష్మినర్సమ్మ నారాయణ, బొమ్మన వెంకమ్మ, బుచ్చయ్య జ్ఞాపకార్థంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. రూ.40 వేలు విలువ చేసే క్రికెట్ సామాగ్రి, టీ షర్ట్స్ కిట్టును శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద పూజ చేసి క్రీడాకారులకు బొమ్మన కుమార్, తండ్రి బొమ్మెన భీమయ్య, కూతురు బొమ్మెన ముక్తామని, నరేంధర్ అందజేశారు. అనంతరం టాస్క్ వేసి బొమ్మెన కుమార్, ముక్తామని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన క్రికెట్ టోర్నమెంట్‌లో ఉదయం బీమ్‌రాజ్‌పల్లి వర్సెస్ బిటీమ్ లక్ష్మిపూర్ జట్టు తలపడగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ (లక్ష్మిపూర్) విన్నర్ కిరణ్ ట్రోఫీ గెలుపొందారు. మద్యాహ్నం తర్వాత ఆడిన క్రికెట్ టోర్నమెంట్‌లో భీమ్రాజ్‌పల్లి ఎటీమ్ వర్సెస్ దమ్మన్నపేట జట్టు తలపడగా దమ్మన్నపేట జట్టు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ట్రోపి శ్రావణ్ అందుకున్నారు. అలాగే భీమ్‌రాజ్‌పల్లి జూనియర్ వర్సెస్ లక్ష్మిపూర్ జట్లు తలపడగా లక్ష్మిపూర్ జట్టు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ విన్నర్లకు బొమ్మన కుమార్ ముక్తామనిట్రోపిలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి ఆలయ దర్శకర్త చింతపంటి శశికళ తిరుపతిరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్‌రెడ్డి, మాజీ సర్పంచులు రేవెళ్లి సత్యనారాయణ, చిర్ర గంగాధర్, సరసాని తిరుపతిరెడ్డి, రేవల్లి లింగన్న, ఆలయ కమిటీ సభ్యులు కంది స్వామి, బొమ్మన వెంకటేషం, సింగారపు లచ్చయ్య, మహేష్, రెవెళ్ల సత్తయ్య, సాగర్, సామల రవి, రాయలింగు, తాడూరు సత్యనారాయణ, గంగం వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, అంకం భూమయ్య, అభిషేక్ రెడ్డి, కంది వెంకటేషం, కంది సత్యనారాయణ, చింతల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వాసవీ మాత జయంతి వేడుకలు

కోరుట్ల అర్భన్, ప్రభాతవార్త



పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీమాత దేవాలయంలో వాసవీ మాత జయంతిని పురస్కరించుకొని అర్చకులు పాలెపు రాముశర్మ వైధిక నిర్వాహణలో అమ్మవారికి లక్ష పుష్పార్చన, కుంకుమార్చన వైభవంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు మోటూరి రాజేంద్రప్రసాద్, కోశాధికారి నీలి సంతోష్, కార్యదర్శి బుడికె శ్రీకాంత్, ముక్క రాంప్రసాద్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్రస్వామి జీవ సమాధి పురస్కరించుకొని ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు.గొల్లపల్లి మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ సంఘ భవనంలో వీరబ్రహ్మేంద్రస్వామి వైశాఖ శుద్ధ దశమి రోజున జీవసమాది అయిన సందర్భాన్ని పురస్కరించుకొని 331వ ఆరాధన మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు.మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం సంఘ సభ్యులకు అన్న ప్రసాదం అందజేశారు.సంగ అధ్యక్షులు శ్రీకోటి భూమయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో జరగబోయే అనేక విషయాలు ముందుగానే దర్శించి తాళ పత్ర గ్రంథాలలో రచించి భద్రపరిచారు.ప్రస్తుత కాలంలో జరిగే అనేక విషయాలను ఆయన చెప్పిన కాలజ్ఞానానికి సమన్వయించుకుంటూ బ్రహ్మం గారు అప్పుడే చెప్పారని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్ష,కార్యదర్శి కార్యదర్శులు శ్రీకోటి భూమయ్య,ఎదులాపురం లక్ష్మణాచారి,కార్యవర్గ సభ్యులు,సంఘ సభ్యులు,మహిళలు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన యువకుడు

గొల్లపల్లి,ప్రభాతవార్త :



తలసేమియా వ్యాధితో బాధపడుతున్న బాబుకి రక్తదానం చేసిన యువకుడు.ధర్మపురి మండలం నక్కలపేటకు చెందిన 8 సంవత్సరాల బాబు తలసేమియా వ్యాధితో బాదపడుతూ అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఎ పాజిటివ్ రక్తం అవసరం కాగా విషయాన్ని తెలుసుకున్న గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన లయన్స్ క్లబ్ కార్యదర్శి అంకం సతీష్ రక్తదానం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు 8 సార్లు రక్తదానం చేసినట్లు తెలిపారు.రక్తదానం వల్ల అత్యవసర సమయంలో ప్రాణాలు కాపాడిన వారవుతారన్నారు.ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



బుగ్గారం మండలం గోపులాపూర్ గ్రామానికి చెందిన దిటీ శ్రీనివాస్,దిటీ మహేష్‌లు గురువారం మృతి చెందగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మన్‌కుమార్ శనివారం రోజున శ్రీనివాస్,మహేష్‌ల పార్ధీవ దేహాలకు నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాస్,మహేష్ కుటుంబాలకు పదివేల రూపాయలు చొప్పున 20 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## వైభవంగా నృసింహాలయంలో చందనోత్సవం

ధర్మపురి,ప్రభాతవార్త :

నృసింహ నవరాత్రోత్సవాల్లో భాగంగా ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయంలో శనివారం స్వామి వారికి చందనోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.ఉదయం వేళలో అర్చకులు,వేద పండితులు రుద్రాభిషేకం తదితర పూజ కార్యక్రమాలను చేపట్టారు. అలాగే పంచోపనిషత్‌లతో రుద్రాభిషేకం నిర్వహించారు.అనంతరం శ్రీయోగ ఉగ్ర లక్ష్మి నరసింహస్వామి వార్లను చందనం పూసి చందనోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు అదిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకొని పూజల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్,అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి ఘనంగా జయంతి

ఎండపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలోని చర్లపల్లి గ్రామంలో శనివారం రోజున బస్టాప్ దగ్గర చెట్ల ఆంజనేయులు ఇంటి వద్ద శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి వెయ్యి తొమ్మిది జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా పూజలు నిర్వహించారు.అనంతరం ప్రయాణికులకు సీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సముద్రాల రమేష్,చెట్ల ఆంజనేయులు దంపతులు,కోట అనిల్ దంపతులు,ఇరుకుల విక్రం దంపతులు,ఇరుకుల్ల సురేష్ దంపతులు,చెట్ల రిష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వాసవిమాత జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు

ధర్మపురి,ప్రభాతవార్త :



దర్మపురి క్షేత్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శనివారం స్థానిక వైశ్యుల ఆధ్వర్యంలో వాసవి మాత జయంతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వాసవి మాతకు అభిషేకం,ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం వేళలో ఇసుక స్తంభం నుండి మహిళా భక్తులు అధిక సంఖ్యలో ఇసుక స్తంభం నుండి మంగళ హారతులతో ఊరేగింపుగా వాసవి మాత ఆలయానికి వెళ్లారు.అనంతరం మహిళలు సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు.చివరగా తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో వైశ్య సంఘ నాయకులు మురికి శ్రీనివాస్,సాయిని సత్యనారాయణ,జక్కు రవీంధర్,కూరగాయల సంతోష్,రంగ శంకరయ్య,జక్కు దేవేందర్,చౌడారపు సతీష్,గునిశెట్టి రవీంధర్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తులను పరామర్శించిన టిపిసిసి గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్‌రెడ్డి

భీమారం,ప్రభాతవార్త :



భీమారం మండల కేంద్రంలోని దగ్ధమైన ఈత వనం గురించి కార్యకర్తల ద్వారా తెలుసుకొని పెద్దలు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సూచన మేరకు ఉదయం గౌడన్నలని కలిసి ప్రమాద స్థలాన్ని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలు పరిశీలించి,ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్న సింగిరెడ్డి నరేష్‌రెడ్డి,బీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు,టిపిసిసి గల్ఫ్ కన్వీనర్,రమేష్‌రెడ్డి,మేడిపల్లి మండల అధ్యక్షులు.ఈ సందర్భంగా నరేష్‌రెడ్డి మాట్లాడుతూ ఈతవనం కాలిపోవడం దురదృష్టకరమని దూమపానం చేసేవారు,పంట కొయ్యకళ్లాన్ని నిప్పు పెట్టేవారు పరిసరాల్లో జాగ్రత్త వహించాలని, ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా గౌడన్నలను ఆదుకుంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో బీమారం గ్రామ గౌడ సోదరులు, గౌడ సంఘం అధ్యక్షులు ఉత్తం వెంకటేస్,మాజీ సర్పంచ్ ఉత్కం శంకర్‌గౌడ్, ఉత్కంఠ మహేష్,నాయిని రాజు ,ప్రభాకర్, పతిగౌడ్, నరేష్‌శ్రీనివాస ,రమేష్, జలేంధర్, రవిగౌడ్, శేఖర్, రాజు,కాంగ్రెస్‌పార్టీ గ్రామ మండల నాయకులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## జిల్లాలో ఘనంగా వాసవి మాత 1009వ జయంతి వేడుకలు

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలోని వైశ్య భవన్ వాసవి మాత 1009వ జయంతి సందర్భంగా వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఉదయం నుండి కలశ స్థాపన,గణపతి పూజ,ఉత్సవ విగ్రహ శోభాయాత్ర,పల్లకి సేవ,భక్తుల స్వహస్థాలచే పంచామృత అభిషేకం మహిళల సామూహిక కుంకుమ పూజ,తదనంతరం భక్తులకు అన్నదానంతో కార్యక్రమాలు ముగిసాయి.ప్రముఖ పౌరానిక వేద పండితులు బ్రహ్మ శ్రీ థిగుల్ల విషశర్మ,ఆలయ అర్చకులు కార్యక్రమాలు వేదొక్తంగా జరిపారు.ఈ కార్యక్రమంలో అద్యక్షులు మంచాల కృష్ణ,ఉపాద్యాక్షులు ఊటూరి ప్రభాకర్,కార్యదర్శి పబ్బ శ్రీనివాస్,చాంబర్ ఆఫ్ కామర్స్,అధ్యక్షుడు కముటాల శ్రీనివాస్,సామాజిక కార్యకర్త తవుటు రాంచంద్రం,ఆలయ కమిటీ నిర్వాహకులు పల్లెర్ల కిషన్,మారం రాజేశం,సంగెం భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాంసాగర్‌లో షూటింగ్ సందడి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా కొండగట్టు రాంసాగర్ గ్రామంలో శనివారం ప్రభాకర్ జైని నిర్మాణ సారధ్యంన రామ్ మొగలోజి దర్శకత్వంలో రూపొందిస్తున్న మారణ హోమం వెబ్ సిరీస్ షూటింగ్‌ను కళాశ్రీ అధినేత గుండేటి రాజు క్లాప్ కొట్టి ప్రారంభించాడు.మూడు రోజుల పాటు సాగే షూటింగ్‌కు ప్రజలు ఉత్సాహంగా సహకరిస్తున్నారు.నటి నటులతో పోటోలు దిగడానికి పిల్లలు పోటీ పడ్డారు.ఇందులో నటి నటులు రజని,సునీతారెడ్డి,స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## వరి దాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

### బిఆర్ఎస్ నాయకుల ఆద్వర్యంలో ధర్నా

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని నర్సింహులపల్లి గ్రామంలో ప్రదాన కూడలి వద్ద రైతులకు మద్దతుగా వరి దాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బిఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో దర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తక్షణమే తడిసిన దాన్యాన్ని కొనుగోలు చేయాలని తడిచిన దాన్యానికి నష్ట పరిహారం అందించాలని,కోత విధించకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కెడిసిసి జిల్లా మెంబర్ ముప్పాల రాంచందర్‌రావు,మాజీ రైతు సమితి జిల్లా మెంబర్ కొల్ముల రమణ,మండల రైతు సమితి మాజీ మెంబర్ రాజేశం,ఎంపిటిసి సుశిన్,మాజీ సర్పంచ్ శీలం రవిగౌడ్,సింగిల్ విండో డైరెక్టర్ సతీష్,సుధాకర్,మండల బిఆర్ఎస్ పార్టీ ప్రదాన కార్యదర్శి శీలం రమేష్‌గౌడ్,తాడుక మల్లేశం,మ్యాడ మల్లేశం,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఈజిఎస్ పనుల్లో అవసరం ఉన్నవారికి అవకాశం కల్పించాలి

**- లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ దివాకర్**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** వచ్చే వారం నుండి అన్ని గ్రామాల్లో ఈజిఎస్ పనులకు రావడానికి ఆసక్తి గలిగి ఉన్న కూలీలను గుర్తించి వారందరిని పనికి తీసుకురావడానికి తగు చర్యలు తీసుకోవాలని లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ దివాకర్ అధికారులను ఆదేశించారు.శనివారం ఐడిఓసిలోని సమావేశ మందిరంలో ఎంపిడివోలు,ఎపివోలతో అదనపు కలెక్టర్ లోకల్‌బాడీస్ సమీక్ష సమావేశం నిర్వహించారు.అదే విధంగా రాబోయే నెల రోజుల వరకు ప్రతి గ్రామంలో నిరంతరంగా పని కల్పించుటకు కావాల్సిన పనులను గుర్తించి సిద్ధంగా ఉండాలని సూచించారు.మండలాల వారీగా తక్కువ లేబర్ రిపోర్ట్ అవుతున్న తక్కువ లేబర్ వస్తున్నందున కారణాలు తెలుసుకొని ఎక్కువ మొత్తంలో కూలీలు హాజరు అగుటకు తగు సూచనలు ఆదేశాలు జారీ చేశారు.కూలీల హాజరు శాతం తగ్గకుండా చూడాలని సూచించారు.అదే విదంగా ఈ సంవత్సరం హామీ కల్పించుటకు గ్రామాల వారీగా తగు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు.పంట కాలువలు,పూడిక తీత, తదితర పనులు చేపట్టాలని అన్నారు.వర్షాకాలం సమీపిస్తున్నందున అన్ని గ్రామాల్లో చెత్తను తొలగించి మురికి కాలువలను శుభ్రం చేయుటకు వాన నీరు నిలిచి ఉండే ప్రాంతాలను గుర్తించి వారిని పూడ్చాలని దోమల నివారణకు ఫాగింగ్ మిషన్ ద్వారా పాగింగ్ చేయించాలని అధికారులను ఆదేశించారు.గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు ప్రతి మంగళవారం శనివారం వారికి కేటాయించిన గ్రామాలలో పర్యటించి పారిశుద్ధ్యమును తగు చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జెడ్పిసిఈవో రఘువరన్,అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మదన్‌మోహన్,అన్ని మండలాల ఎంపిడివోల, ఎపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# 24న ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

**- జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మోహన్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ పరీక్షలకు పరీక్ష కేంద్రాలను సిద్దాం చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మోహన్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఈ నెల 24న జరుగబోయే ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరి పరీక్షలకు కేంద్రాలలో ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఫస్ట్ ఇయర్ ఉదయం 9గంటలకు నుండి ప్రారంభం అవుతాయని తెలిపారు. సెకండ్ ఇయర్ 2.30 గంటల నుండి 5.30 వరకు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. జిల్ల వ్యాప్తంగా 14 పరీక్షల కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 2222, సెకండ్ ఇయర్ విద్యార్థులు 1412 మంది విద్యార్థులు హాజరుకానున్నరని పేర్కొన్నారు. పర్యవేక్షన బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. డీఈసీలు ఇద్దరు చీఫ్ సూపరింటెండెంట్లు 14, డిపార్ట్ మెంటల్ అధికారులు 14 చీఫ్ సూపరింటెండెంట్లు 4 అధికారులను నియమించడం జరిగిందని అన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి



**చందుర్తి, ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్ అన్నారు. బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు చందుర్తి మండలం మల్యాల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బిజెపి నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని అమ్మేందుకు కొనుగోలు కేంద్రాల్లో నెలలు గడుస్తున్న రైతులకు కష్టాలు తప్పడం లేదన్నారు. ఒక పక్క అకాల వర్షాలు, మరో పక్క తాలు, తప్ప, తేమ పేర కోతలు విధిస్తూ ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ లారీల సమస్యను పరిష్కరించాలని అన్నారు. అలాగే తక్షణంగా ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించాలని డిమాండ్ చేశారు. లేనిచో రానున్న రాజుల్లో రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పత్తిపాక శ్రీనివాస్, లోకోజు సతీష్, జాల గంగాధర్, తోట శంకర్, హన్మయ్య చారి, మట్కం మల్లేశం, నగరం తిరుపతి, పొంచెట్టి తిరుమల్, నెదురి అశోక్, పులి వికాస్, పాటి సుధాకర్, బొప్పా వెంకన్న, మల్యాల లక్ష్మీనారాయణ, పుల్కం నరేష్, నక్క రమేష్, నగరం తిరుపతి, మల్లారపు నగేష్, ఐరెని రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే చందుర్తి మండలంలో బిజెపి జిల్లా నాయకులు మార్త సత్తయ్య, సిరికొండ శ్రీనివాస్, సిర్రం తిరుపతిల ఆధ్వర్యంలో నిరసనలు తెలిపారు.

# శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో స్వామివారికి ఉత్తర నక్షత్ర పూజ నవవిధ అభిషేకములు



**జమ్మికుంట, మే 18, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా, జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో ఉత్తర నక్షత్ర పూజ కార్యక్రమం ఉదయం 7.00 గంటలకు లక్ష్మీ గణపతి హోమం నిర్వహించడం జరుగుతుందని అలాగే ప్రతి సంవత్సరం దేవాలయములో 108 లక్ష్మీ గణపతి హోమాలు నిర్వహించాడం ఈ దేవాలయం యొక్క ప్రత్యేకత అని తెలిపారు. శనివారం రోజున లక్ష్మీ గణపతి హోమం ఉత్తర నక్షత్ర పూజ స్వామివారికి నవవిధ అభిషేకములు విశేష అలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సిరిమల్ల జయేందర్ గురుస్వామి ఒల్లాల జగదీశ్వర్ వంతాటి రవీందర్ ఏబూసి రమేష్, దాసరి సదానందం, చాకినపల్లి తిరుపతి, యామిని వెంకట్ రెడ్డి, ఎదులాపురం అశోక్, రావుల శ్రీనివాస్, రాంపల్లి జయప్రకాస్, వసునూటి మురళి, ఏ. శ్రీధర్ బత్తిని సాంబయ్య మయూరి శ్రీనివాస్ బ్రహ్మజీ సోమశేఖర్ బిస్సాడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# అర్థాంతరంగా నిలిచిన రోడ్డు పనులు పూర్తి చేయాలని కోరిన ప్రజలు





**కొడిమ్యాల,ప్రభాతవార్త :** కొడిమ్యాల నుండి పూడూర్ వరకు ఆర్ అండ్ బి రోడ్డు పనులు సుమారు గత 20 రోజులుగా నిలిచిపోయాయి.నాన్ ప్లాన్ నుంచి రూ.5 కోట్ల 80 లక్షలు పీరియా డికల్ రీనివల్ పనులకు గతంలో ప్రభుత్వం మంజూరు చేసింది.ఇప్పటి వరకు 40 నుండి 50 శాతం పనులు పూర్తయినట్లు అధికారుల ద్వారా తెలిసింది.నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే కొడిమ్యాల పూడూర్ గ్రామాల,మద్యలో ఉన్న చెప్యాల ఎక్స్ రోడ్ నుండి మార్కెట్ యార్డు సమీపంలో అక్కడక్కడ పనులు పూర్తికాక పోవడంతో భారీ వాహనాలు,బస్సులు వచ్చినప్పుడు లేస్తున్న దుమ్ముతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.వర్షాలు కురుస్తే పూర్తికానీ రోడ్డుపై ఇబ్బందులయ్యే పరిస్థితి ఉంటుందని మండల వాహనదారులు తెలిపారు.నిలిచిన రోడ్డు పనులను పూర్తి చేయించాలని పూడూర్ కొడిమ్యాల ప్రజలు కోరుతున్నారు.ఈ విషయమై సంబంధిత ఆర్ అండ్ ఎఈఈ జగదీశ్వర్‌ను వివరణ కోరగా సాధ్యమైనంత త్వరగా మిగిలిన రోడ్డు పనులను పూర్తి చేయిస్తామన్నారు.మిగిలిన రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలి (మాజీ ఉపసర్పంచ్ పూడూర్) బండ లింగారెడ్డి.పూడూర్ కొడిమ్యాల మద్య నిలిచిన రోడ్డు పనులను సంబందిత అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలి.మిగిలిన రోడ్డు పనులను పూర్తి చేయించడానికి ప్రభుత్వం,కాంట్రాక్టర్ చొరవ చూపాలి.రోడ్డుపై వాహనాల రాకపోకలతో లేస్తున్న దుమ్ముతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దూరం చేయాలి.


# అబుదాబి బాప్స్ మందిరాన్ని దర్శించిన ప్రభుత్వ విప్



**వేములవాడ, ప్రభాతవార్త:** దుబాయ్ పర్యటనలో భాగంగా వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అబుదాబిలోని బాప్స్ మందిరాన్ని శనివారం దర్శించుకున్నారు. తెలంగాణ వాస్తవ్యులు పాల్సీ శ్రీనివాస్ చొరవతో బాప్స్ ప్రధాన సేవకుల ద్వారా ఆలయ విశిష్టతను వివరిస్తూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ప్రత్యేక దర్శనం చేయించారు. తదనంతరం శ్రీ వాసవి మాత జయంతి సందర్భంగా వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ (డబ్ల్యుఎడబ్ల్యు) వారు నిర్వహించిన వాసవి మాత పూజ, రుద్రాభిషేకంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డబ్ల్యుఎడబ్ల్యు ప్రెసిడెంట్ మైన రాజేష్, డబ్ల్యుఎడబ్ల్యు మిడిల్ ఈస్ట్ ప్రెసిడెంట్ కృష్ణ ఊరలతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మన తెలుగు బిడ్డలు ఈ దేశంలో ఇంత గొప్ప కార్యక్రమాలు చేపడుతున్నందుకు గర్వంగా ఉందని కొనియాడారు.

# పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో యాసంగి పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జివి. శ్యాంప్రసాద్ లాల్ అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జివి.శ్యాంప్రసాద్ లాల్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న రైతులతో మాట్లాడి, ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్ అందుబాటులో ఉండేలా చూడాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు తదితరులున్నారు.

# ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరీ మాతా జయంతి వేడుకలు



**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.**

ఎల్లారెడ్డిపేట మండలంలోని గొల్లపల్లి, ఎల్లారెడ్డిపేటలోని వాసవి కన్యకా పరమేశ్వరీ మాతా ఆలయాలలో వాసవి మాతా జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని అన్ని గ్రామాల ఆర్యవైశ్యులు, మహిళలు వాసవి మాత ఆలయాలకు చేరుకొని వాసవి కన్యకా పరమేశ్వరీకి అభిషేకం, అర్చన తదితర పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పురోహితులు, ఆర్యవైశ్య సంఘాల నాయకులు, కుటుంబ సభ్యులు, మహిళలు పాల్గొని ప్రజలందరిపై వాసవి మాత చల్లని కృపా కటాక్షలు ఉండాలని మొక్కుకొని కోరుకున్నారు.

## అంగరంగ వైభవంగా వాసవి మాత జయంతి



**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ రోడ్డులో గల శివాలయంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా వాసవి కన్యకా పరమేశ్వరీ మాతా జయంతి ఉత్స వాలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 101 కలషాలతో వాసవి మాత ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం వాసవి మాత అమ్మవారికి పంచామృత అభిషేకాలు, అష్టాభిషేకాలు చేశారు. తదనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల ఆర్యవైశ్య సోదర సోదరీమణులు, యువతీ, యువకులు పాల్గొన్నారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

ఉరుములు, మెరుపులు, పిడుగులతో కురుస్తున్న వర్షాల దృష్ట్యా ముస్తాబాద్ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కె.శేఖర్ రెడ్డి సూచించారు. వర్షం పడుతున్న సమయంలో రైతులు, ఎవరూ కూడా చెట్ల కిందకు, బయటకు వెళ్లవద్దని సూచించారు. చెట్ల మీద పిడుగులు పడే అవకాశం ఎక్కువ ఉంటుందని అన్నారు. ఆకస్మాత్తుగా పిడుగులు పడటంతో జిల్లాలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారని, వర్షాలు కురుస్తున్న సమయంలో ఎవరూ కూడా బయటకు వెళ్లవద్దని సూచించారు. ఈదురు గాలులకు విద్యుత్ తీగలు కూడా తెగి మీద పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. అంతేగాకుండా వర్షాల దృష్ట్యా వాగులు, చెరువులు కుంటలు నిండు కుండలాగా ఉంటాయని, చెరువులు, కుంటల వద్దకు పిల్లలు, యువత ఎవరూ వెళ్లవద్దని అన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తక్షణ సహాయం కోంస డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కె.శేఖర్ రెడ్డి కోరారు.

## విద్యుదాఘాతానికి గుర్రై గేదె మృతి

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**



విద్యుదాఘాతానికి గుర్రై ముస్తాబాద్ మండలంలోని గూడెం గ్రామానికి చెందిన గంగమాద్రి సత్తయ్యకు చెందిన గేదె శుక్రవారం రాత్రి మమృతి చెందింది. స్థానిక ఆవునూరు ఎర్రకుంట చెరువు శివారులో మేత మేస్తుండగా, ప్రమాదవశాత్తు ట్రాన్స్ ఫార్మర్‌కు తగలడంతో గేదె మృతి చెందినట్లు గంగమాద్రి సత్తయ్య కన్నీరు మున్నీరవుతూ విలపించాడు. గతంలో ఇదే ట్రాన్స్ ఫార్మర్ వద్ద గొర్రెలు కూడా చనిపోయినట్లు రైతులు తెలిపారు. ట్రాన్స్ ఫార్మర్ వద్ద కంచెను ఏర్పాటు చేయని కారణంగా ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని వారు వాపోయారు. మృతి చెందిన గేదె విలువ లక్ష 20వేల రూపాయలుం టుందని సత్తయ్య తెలిపారు. విద్యుత్ శాఖ పరంగా తనకు పరిహారం చెల్లించాలని సత్తయ్య కోరారు. అదేవిధంగా ఇలాంటి ఘటనలు మరలా పునరావృతం కాకుండా ఉండేందుకు విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

# రైతుల సొమ్ము దళారుల పాలు



**జూలపల్లి,ప్రభాతవార్త :**

జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామంలో బీరన్న ఆలయం వద్ద ఓ ప్రైవేటు వ్యాపారి రైతులను మోసగిస్తూ లైను కాంటాలు నిర్వహిస్తూ సన్న రకం వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. ఒక పక్క మేఘాలు కమ్ముకొస్తున్న తరుణంలో రైతులు దిక్కులేని స్థితిలో ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఆనడానికి నిరద్శనంగా ఇదే అదునుగా భావించి దళారులు రైతులను తూకంలో కూడా మోసగిస్తున్నారు. తూనిక శాఖ అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారు. అనడానికి ఇదే నిదర్శనం,ఇలా మండలంలో చాలా గ్రామాలలో లైన్ కాంటాలు నిర్వహిస్తున్నారని రైతులు వాపోతున్నారు. దళారులు తమను నిలువునా ముంచుతున్నారని మండల రైతులు వాపోతున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని మండల రైతులు వేడుకుంటున్నారు.

## కార్యకర్తను సస్పెండ్ చేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు



**ఇల్లంతకుంట, మే 18, ప్రభాతవార్త :**

ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూరు గ్రామానికి చెందిన న్యాత అశోక్ అను కాంగ్రెస్ కార్యకర్తను సస్పెండ్ చేసినట్లు ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బి.రాఘవరెడ్డి తెలిపారు. ఈ మేరకు శనివారం రోజున మండల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి ఈ ప్రకటన చేశారు. జిల్లా పార్టీ ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. న్యాత అశోక్ ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీకి నష్టం కలిగించే విధంగా వ్యవహరించాలని అందుకే అతనిపై చర్య తీసుకున్నట్టు ఆయన తెలిపారు. పార్టీకి నష్టం కలిగించే వారు ఎంతటివారైనను వారిపై చర్య తీసుకొనుటకు వెనుకాడబోమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బి. రాఘవరెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పనుల వెంకటి కరివేద కరుణాకర్ రెడ్డి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అనంతగిరి వినయ్ కుమార్ మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి బీసీ సెల్ అధ్యక్షులు ప్రసాద్ బద్దం ఎల్లారెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షులు మచ్చ రాజేశం బుడుగు లింగం రవీందర్ రెడ్డి కాసుపాక రమేష్ మమిడి నరేష్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణ వేగంగా పూర్తి చేయడంపై రైతుల హర్షం



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

తమ గ్రామంలో ముందస్తుగానే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని సేకరించి, ఖాతాల్లో డబ్బులు వేయించిన జిల్లా అధికారులకు నేరెళ్ల రైతులు కృతజ్ఞతలు తెలిపారు. కొనుగోలు వేగంగా పూర్తి చేయడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. తంగళ్ళపల్లి మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పరిశీలించారు. తంగళ్ళపల్లి మండలంలోని నేరెళ్ల, బస్వాపూర్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు, అలాగే పలు రైస్ మిల్లులు పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో రిజిస్టర్లు తనిఖీ చేశారు. కొనుగోళ్ల ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని, కొనుగోలు వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ ట్యాబ్‌లో ఎంట్రీ చేయాలని నిర్వహకులకు సూచించారు. తరలింపు కోసం లారీలు సకాలంలో వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రైతులు అతను కలెక్టర్‌తో మాట్లాడారు. ఇక్కడ జిల్లా పౌరసరఫరాల అధికారి జితేందర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల మెనేజర్ జితేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త



**సిరిసిల్లాటౌన్, తంగెళ్లపల్లి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీరన్నపల్లి, గంభీరావుపేట**

## ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు



**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో శనివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆలయంలో ఆర్యవైశ్యుల కుల దేవత అయిన వాసనవి మాత జయంతి వేడుకలను ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు. ఉదయం పంచామృత అభిషక్తము అనంతరం మారేడు పత్రితో లక్ష బిల్వార్చన మామిడిపళ్ళతో అలంకరణ చేశారు. మహిళలు మంగళ హారతులు పాడుతూ అమ్మవారిని స్తుతించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు రాఘవులు,అశోక్,నాయకులు,మహిళలు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో గేదెలు మృతి

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలో శనివారం విద్యుత్ షాక్‌తో రెండు గేదెలు మృతి చెందాయి. ఇదే గ్రామానికి చెందిన దుగ్యాల వెంకట్రావు గేదలను మేతకు విడిచి పెట్టాడు. శుక్రవారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కురిసిన వర్షానికి విద్యుత్ వైర్లు క్రింద పడడంతో ప్రమాదశాత్తు మేతమేస్తున్న గేదెలకు తగిలి రెండు గేదలు అక్కడికక్కడే చనిపోయాయి. వీటి విలువ లక్ష వరకు ఉంటుందని వెంకట్రావు ఆవేదన వ్యక్తం చేశాడు.

## వేసవి శిక్షణ శిబిరాన్ని సందర్శించిన డివైఎస్ఓ సురేష్



**జూలపల్లి,ప్రభాతవార్త :**

జూలపల్లి మండలంలోని ఇటీవలే నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరాన్ని శనివారం రోజున డివైఎస్ఓ సురేష్ సందర్శించి క్రీడాకారులను పరిచడం చేసుకున్నారు. అలాగే వాలీబాల్ శిక్షణ శిబిరాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. క్రీడలు మానసిక ఆనందాన్ని శారీర దారుఢ్యాన్ని అందిస్తాయని,ఉద్యోగ నియామకాల్లో ఈ స్పోర్ట్స్ కోటాలు ఉపయోగపడతాయని ఆయన అన్నారు. జిల్లా రాష్ట్రస్థాయిలో పోటీల్లో జూలపల్లికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. వారి వెంట పిఈటి సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వీరన్న,కోచ్ బొమ్మన వేణి సతీష్,సీనియర్ ప్లేయర్స్ వెంకటేష్,రాజశేఖర్, సత్యనారాయణ, రాకేష్,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల యారన్ సబ్సిడీని తగ్గించకుండా ఇవ్వాలి

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

తంగళ్ళపల్లి మండలంలోని టెక్స్‌టైల్ పార్క్‌లో బతుకమ్మ చీరల 10శాతం యారన్ సబ్సిడీ డబ్బులను తగ్గించకుండా గతంలో ఇచ్చిన మాదిరిగానే అందించే విధంగా చర్యలు తీసుకోవాలని టెక్స్‌టైల్ పార్క్ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పార్క్ డిఓ మోహిజ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బతుకమ్మ చీరల యారన్ సబ్సిడీని గతంలో మాదిరిగానే అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ, పార్క్ అధ్యక్షులు కూచన శంకర్, జెల్ల సదానందం, అక్కల శ్రీనివాస్, మేఘ ఆంజనేయులు, రాజశేఖర్, చొటపల్లి శ్రీనివాస్, లహిక్ అహ్మద్, చాంద్ పాషా తదితరులున్నారు.

# ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్తులు

కోనరావుపేట,ప్రభాతవార్త:



కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలో ఇసుక ట్రాక్టర్లను గ్రామస్తులు అడ్డుకున్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయం నుంచి అనుమతులు పొందిన ట్రాక్టర్ యజమానులు మామిడిపల్లి గ్రామ శివారులో గల మూలవాగు వద్దకు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న రైతులు తమ పంట పొలాలు కొట్టుకపోతున్నాయని, బోరు బావులు ఎండిపోతున్నాయని, ఇసుకను ఇక్కడి తీసుకపోనియమని అడ్డుకున్నారు. అధికారులు సూచించిన ప్రాంతం నుంచి ఇసుకను తరలించకుండా ఇష్టారాజ్యంగా ఇసుకను తోడేయడంతో, వర్షా కాలంలో ఇసుక మెట్టలు పొలాల్లో పెట్టి నష్టం



చేస్తున్నాయని రైతులు వాపోయారు. అందుకే ఇసుకను తీయనియమని, ఇప్పటికే పంట దిగుబడులు లేక నష్టపోతున్నామని, ఇసుకను తరలించడంతో మరింతా నష్టపోయే ప్రమాదం ఉందనీ రైతులు ఆవేధన వ్యక్తం చేశారు. అడ్డుకున్న విషయం తెలుసుకున్న ఆర్ఐ చంద్రశేఖర్ ఘటన స్థలానికి చేరుకోని, రైతులకు ఏమైనా సమస్యలుంటే తహసీల్దార్‌కు దరఖాస్తు చేసుకోవాలని, అనుమతులు ఇచ్చిన ట్రాక్టర్లను అడ్డుకోవద్దనీ సూచించారు. దీంతో ఒక్క రోజు మాత్రమే ఇసుకను తీసుకునేందుకు ఒప్పుకుంటామని రైతులు తెలిపారు. దీంతో ట్రాక్టర్‌లు పొద్దంతా ఇసుకను తరలించాయి.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన బిజెపి నేతలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



బిజెపి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ పిలుపు మేరకు తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు శ్రీధర్ రావు ఆధ్వర్యంలో మండల బిజెపి నాయకులు శనివారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం తూకం వేయడంలో నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తుందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రైతులకు 500 బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఇటుకల రాజు, ఇటుకల మహేందర్, మండల ప్రధాన కార్యదర్శి కాళీ చరణ్, మండల ఎస్సీ మోర్చ అధ్యక్షుడు చిలువేరి ప్రశాంత్, మహిళా మండల అధ్యక్షురాలు కోడం భవిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటాం

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలంలోని భరత్ నగర్ గ్రామంలో పిడుగు పాటుతో మృతి చెందిన రుద్రారపు చంద్రయ్యను, జిల్లెళ్ళ గ్రామానికి చెందిన బచ్చపల్లి నర్సయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందగా, ఇరువురి కుటుంబ సభ్యులను మండల కాంగ్రెస్ నేతలు పరామర్శించారు. ఈ మేరకు రుద్రారపు చంద్రయ్య కుటుంబానికి రూ. 5వేలు, బచ్చపల్లి నర్సయ్య కుటుంబానికి రూ. 3వేల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ అందజేశారు. అలాగే ప్రమాదవశాత్తు మృతి చెందిన కుటుంబాలకు తనవంతుగా సహాయంగా సత్తు శ్రీనివాస్ రెడ్డి ఒక్కో కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకొనే విధంగా హామీ ఇచ్చినట్లు టోనీ తెలిపారు. మృతుల కుటుంబాలకు అండగా నిలవడానికి సంబంధిత అధికారులతో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడారని కుటుంబ సభ్యులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తడిసిన ద్యానం ప్రభుత్వం వెంటనే కోనుగోలు చేయాలి

## బిజేపి పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

తడిసిన ధాన్యం ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని బిజేపి పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని రెండవ బైపాస్‌లో ని తడిసిన ధాన్యం పరిశీలించారు . అనతంరం పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని ఎలాంటి తరుగు లేకుండా రైతుల నుండి కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం వెంటనే తరలించాలని అన్నారు. లారిత కోరత లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా అధ్యక్షుడు సుంకరి బాలకిషన్, పార్లమెంట్ కో కన్వీనర్ ఆడెపు రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి నవీన్, కోండ నరేష్, బండారి వెంకటేశ్వర్లు,గాజుల సదానందం, రమేష్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల, గోవింద మాంబగారి కళ్యాణ మహోత్సవము

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

భువనగిరి మండలం చందుపట్ల గ్రామంలో ఉన్నటువంటి శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో శనివారం భూత, భవిష్యత్, వర్తమాన కాలజ్ఞానము రాసి నిర్వికల్ప జీవ సమాధిలో ఉన్న కలియుగ ప్రత్యక్ష దైవము శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమాంబ గారి కళ్యాణం, ఆరాధన పూజ వైభవంగా జరిగింది.

హుజూరాబాద్ వార్త

## యువజన సంఘాల అధ్యక్షుని జన్మదిన వేడుకలు

ఇల్లంతకుంట, మే 18, ప్రభాతవార్త :



ఇల్లంతకుంట మండల యువజన సంఘాల అధ్యక్షడు ఉప్పల్ అమరేందర్ జన్మదిన వేడుకలు స్పోర్ట్స్ క్లబ్ ఉచిత వేసవి శిక్షణ తరగతుల మైదానంలో క్రీడాకారుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం క్రీడాకారులకు అమరేందర్ స్నాక్స్ జ్యూస్ అందజేశారు. మాస్టర్ యూత్ సభ్యులు కూడా అమరేందర్‌ను పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ క్రీడాకారులు యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# రైతులు భూసార పరీక్ష తప్పనిసరిగా చేయించుకోవాలి

## -రుద్ర వినాయక్

రామగిరి-ప్రభాతవార్త

మండలంలోని రత్నాపూర్ గ్రామంలో భూసార పరీక్షకు మట్టి నమూనా సేకరించే విధానంపై శనివారం రామగిరిఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం భూసార పరీక్ష అధికారి రుద్ర వినాయక్ అవగాహన కల్పించారు.ప్రతి రైతు తమ నేల భూసారాన్ని తెలుసుకోని, దానికి అనుగుణంగా ఎరువులు వాడాలన్నారు. రైతులు తమ పొలంలోని మట్టిని సేకరించి రామగిరిఖిల్లా లోని కృషి విజ్ఞాన కేంద్రానికి పంపిస్తే, భూసార పరీక్ష చేసి భూ ఆరోగ్య పత్రాలు అందజేస్తామని వివరించారు. మట్టి నమూనాలు సేకరించి విధానానికి 8001804016 కి కాల్ చేసి తెలుసుకోవచ్చన్నారు. ఇందులో ఫీల్డ్ అసిస్టెంట్ జ్యోతి,గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం భరత్ నగర్ గ్రామంలో పిడుగు పాటుతో మృతి చెందిన రుద్రారపు చంద్రయ్య, జిల్లెల్ల గ్రామానికి చెందిన బచ్చపల్లి నర్సయ్య రోడ్డుప్రమాదంలో గాయపడి మృతి చెందగా, ఇరువురి కుటుంబ సభ్యులను మండల బిఆర్ఎస్ నేతలు పరామర్శించారు. ఈ మేరకు రుద్రారపు చంద్రయ్య కుటుంబానికి రూ. 10వేలు, బచ్చపల్లి నర్సయ్య కుటుంబానికి 5వేల ఆర్థిక సహాయాన్ని బిఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా సెస్ చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ పార్టీ పరంగా అండగా ఉండి ఆదుకుంటామని, అధైర్యపడవద్దని మృతుల కుటుంబాలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు గజాబింకర్ రాజన్న, నేరెళ్ల ప్యాక్స్ చైర్మన్ కోడూరి భాస్కర్ గౌడ్, ఎంపిటిసి చెన్నమనేని వెంకట్రావ్, మాజీ ఎంపిపి పూసపల్లి సరస్వతి రామచంద్రం, జిల్లా సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు మాట్లమధు, ఇందిరా నగర్ మాజీ సర్పంచ్ పీట్ల నాగరాజు, అబ్బాడి అనిల్ రెడ్డి, బిఆర్ఎస్ నేతలు గుగ్గిళ్ల అంజయ్య గౌడ్, తోట శంకర్, రాజు దొగ్గల, అఫ్రోజ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం హమాలీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- సమాన పనికి సమాన వేతనం కల్పించాలి - కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలి
- తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గుంటి సామ్రాజ్యం



పెద్దపల్లి, ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం హమాలీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐ, కనీస సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంటి సామ్రాజ్యం డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ ఆవరణలో గల రైల్వే హమాలీ గూడ్స్, షెడ్డు కార్యాలయంలో నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గోదాములు, రైల్వే గూడ్స్ షెడ్స్, రైస్ మిల్లులు,మార్కెట్ యార్డులు, ఐకెపి సెంటర్లు, వివిధ సంస్థలు, స్థలాలు, ప్రదేశాలలో పని చేసే హమాలీ కార్మికుల భద్రతకు భరోసా కరువైందని, బస్తాలు బరువులు మోస్తూ భద్రత భరోసా లేని జీవితాలు గడుపుతున్న హమాలీ కార్మికులకు ప్రభుత్వం కనీస సౌకర్యాలు కల్పించే విధంగా హమాలీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి పని భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ మొదలగు సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. గతంలో నిరక్షరాస్యులు మాత్రమే హమాలీ పని చేసే వారని, నేటి పరిస్థితులలో ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు రాక రైస్ మిల్లులో, బియ్యం గోదాములలో, మార్కెట్ యార్డులలో, దుకాణాలలో హమాలీ పని చేస్తూ కుటుంబాలను పోషిస్తూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా వేల సంఖ్యలో హమాలీ కార్మికులు కనీస సౌకర్యాలకు నోచుకోవడం లేదని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వడంలో యాజమానులు కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తూ స్థానిక హమాలీ కార్మికులకు బదులు బీహార్ కార్మికులను రప్పించుకొని తక్కువ రేట్లతో పని చేయించుకుంటూ ఎక్కువ మొత్తంలో లాభాలు ఆర్జిస్తూ ఇదెక్కడి అన్యాయం అని ప్రశ్నించిన స్థానిక హమాలీ కార్మికులను పనుల నుంచి తొలగిస్తున్నారని, ప్రశ్నించే హక్కును హరిస్తున్నారని ఆరోపించారు. అనంతరం తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో పలు అంశాలపై చర్చించి, తీర్మాణాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకట్ రెడ్డి, కరీంనగర్ జిల్లా బాధ్యులు మోహన్, పెద్దపల్లి, కరీంనగర్, నిజామాబాద్, మంచిర్యాల, వరంగల్ జిల్లాల హమాలీ సంఘాల నాయకులు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జయ దుర్గాదేవి ఆలయంలో చండి యాగం

- ఘనంగా వార్షికోత్సవ వేడుకలు
- పాల్గొన్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు



గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని జవహార్ నగర్‌లోని జయ దుర్గాదేవి ఆలయంలో శనివారం ఉదయం చండి యాగం నిర్వహించారు. జయ దుర్గాదేవి ఆలయంలో దుర్గాదేవి విగ్రహాన్ని ప్రతిష్టించి పదకొండు సంవత్సరాల సందర్భంగా ఆలయ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి గౌరవ సభ్యులు, రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆయన ధర్మపత్ని స్నేహలత ఆధ్వర్యంలో ఈ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన వార్షికోత్సవ వేడుకలలో జయదుర్గాదేవి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చండి యాగం, గణపతి హోమం, కుంబాబి షేకం లాంటి మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో వేద పండితులు శ్రీరాంభట్ల రమేష్ శర్మ, శివ శర్మ, కాసర్ల వంశీకృష్ణ శర్మల ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాలలో మరో నలుగురు వేద పండితులు పాల్గొన్నారు. జయదుర్గా దేవి అమ్మవారి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలందరిపై ఉండాలని, అమ్మవారి అనుగ్రహంతో కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని ఈ సందర్భంగా అమ్మవారిని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర వేడుకున్నారు. ఈ చండి యాగంలో కొప్పుల ఈశ్వర్ సతీమణి స్నేహలత, వారి కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన అన్నప్రసాద కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# సమస్యలపై ఎఐటియుసి వినతి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో పని చేస్తున్న సోలార్, ఆర్ఐపిఎల్ ఎక్స్‌ప్లోజివ్స్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై జిఎంకు వివరిస్తూ ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. సింగరేణి ఓసిపి 3లో సోలార్ ఇండస్ట్రీస్ ఇండియా లిమిటెడ్, ఆర్ఐపిఎల్ ఇండస్ట్రీస్ కంపెనీ ఎక్స్‌ప్లోజివ్ సప్లై కాంట్రాక్టు టెండర్ల కింద 32 మంది కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని వినతి ద్వారా కోరారు. 18 సంవత్సరాలుగా పని చేస్తున్న 32 మంది కార్మికులకు ఉపాధి కల్పించే విధంగా సోలార్, ఆర్ఐపిఎల్‌కు కనీసం 3 ట్రాక్స్ సప్లయి కల్పించే విధంగా చర్యలు తీసుకొని, కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని ఈ వినతి ద్వారా కోరారు. వినతి అందించిన వారిలో




# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

- తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టిపిఎఫ్) పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా గత నాలుగు, ఐదు రోజులుగా కురిసిన అకాల వర్షాలకు తడిసిన ధాన్యంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని, ప్రభుత్వం వారిని ఆదుకోవాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టిపిఎఫ్) పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య కోరారు. సకాలంలో ఐకెపి సెంటర్‌లను ప్రారంభించకపోవడం, కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా చేయకపోవడం, అలాగే రైతులకు సరిపడా టార్పాలిన్ కవర్లను అందించకపోవడం వల్ల ధాన్యం తడిసిందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తడిసిన ధాన్యాన్ని రంగు మారడం, తేమ శాతం అని కొర్రిలు పెట్టకుండా వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినట్లు దొడ్డు వడ్లు, సన్న రకాలుగా అని కాకుండా అన్ని వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్ గాండ్ల మల్లేశం పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ నాయకురాలు



పెద్దపల్లి, ప్రభాతవార్త

పెద్దపల్లి నియోజక వర్గంలోని సబితం గ్రామంలో శనివారం బిఆర్ఎస్ నాయకురాలు శ్రీరాముని ఆలయంలో శ్రీ గీతా వాహన యజ్ఞంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ ఇంత ఘనంగా ఏర్పాట్లు చేసిన కమిటీ సభ్యులను అభినందించారు. శ్రీరాముని గురించి భక్తులందరికీ తెలియడం జరిగిందని అన్నారు. అనంతరం గ్రామ ప్రజలు ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చుంచు సదయ్య, బిఆర్ఎస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షుడు ఇండ్ల మహేందర్, యూత్ ప్రెసిడెంట్ పులిపాక సదానందం, వైస్ ప్రెసిడెంట్ గుర్రాల సురేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సందీప్, సదయ్య, ఎండి.రహీం, రవి, తెలంగాణ జాగృతి నాయకుడు బొల్లం భూమేష్, బిఆర్ఎస్ మహిళా నాయకులు అంజలి, మానస, ఆముదాల అరుణ తదితరులున్నారు.

## సింగరేణి పాఠశాలలో సిబిఎస్ఈ సిలబస్ ప్రవేశ పెట్టాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఉత్తర తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణి పరిశ్రమలో పని చేస్తున్న ఉద్యోగుల పిల్లలకు సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యూకేషన్ సిలబస్ ప్రవేశ పెట్టాలని, తద్వారా కార్పొరేట్ అత్యున్నత విద్యను అందించే విధంగా కృషి చేయాలని సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాంకు హైదరాబాద్‌లో బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ సంవత్సరాల తరబడి విద్య విషయంలో సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందని, కార్పొరేట్ విద్యను అందించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ శ్రీరాంపూర్ ఏరియా కార్యదర్శి నాదాడి శ్రీధర్ రెడ్డి, జైపూర్ పవర్ ప్లాంట్ ప్రధాన కార్యదర్శి దుస్స భాస్కర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బోడకుంట శ్రీధర్, జాయింట్ సెక్రటరీ పెద్దిరెడ్డి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త

# కాంగ్రెస్ పార్టీకి రైతుల ఉసురు తగులుతుంది

**తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి**

**వడ్ల కొనుగోలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం**

**క్వింటాలుకు రూ.500బోనస్ ఏమైంది**

**బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

మానకొండూర్, ప్రభాతవార్త :

రైతులు ఆరుగాలంపాటు కష్టపడి పండించిన పంటను కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడంతో వర్షానికి ధాన్యం తడిసి రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీకి రైతుల ఉసురు తప్పకుండా తగులుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడీ కృష్ణారెడ్డి అన్నారు. మానకొండూర్‌లోని మార్కెట్‌యార్డులో తడిసిన ధాన్యాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి శనివారం పరిశీలించి, రైతులు ఆందోళన చెందవద్దని బీజేపీ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్ల కొనుగోలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు, వడ్లు కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఏఒక్క రైతుకు కూడా టార్పొలిన్ కవర్లు అందించకపోవడంతో ధాన్యం తడిచిందన్నారు. తడిసిన ధాన్యాన్ని వెంటనే ఎలాంటి కోతలు లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్



పాలన లాగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు క్వింటాలుకు 500బోనస్ ఇస్తామన్నారు. ఇచ్చిన మాట ఏమైందన్నారు. రైతులకు 2లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు భాస్కరచారి, జిల్లా కార్యవర్గ సభ్యుడు అప్పని తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శులు కత్తి ప్రభాకర్‌గౌడ్, సొన్నాకుట శ్రీనివాస్, జిల్లెల రాజమౌళి, పెండ్యాల కొంరయ్య, మండల ఉపాధ్యక్షుడు వుషకోయిల రమేష్, పోచంపల్లి శ్రీనివాస్, ఎదులపురం అశ్విన్‌తేజ, వెల్మరెడ్డి రాజేందర్‌రెడ్డి, కోశాధికారి మీస రమణయ్య, మార్కొండ రమేష్‌పటేల్, బాషబోయిన ప్రదీప్‌యాదవ్, ఆరెల్లి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## బత్తుల భూమయ్య కుటుంబానికి ఉపాధ్యాయ సంఘం చేయూత

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణానికి చెందిన ఎండపల్లి, వెల్గటూర్, ధర్మపురి, బుగ్గారం మండలాల విద్యాధికారి ఎన్నికల విధులలో భాగంగా మృతి చెందగా అ కుటుంబానికి చొప్పదండి పట్టణ ఉపాధ్యాయ సంఘం ఆర్థిక చేయూతను అందించి మానవతాను చాటుకున్నారు. ఈ మేరకు చొప్పదండి పట్టణానికి చెందిన ఉపాధ్యాయులు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆయన మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘం నాయకులు సముద్రాల అంజయ్య మాట్లాడుతూ బత్తుల భూమయ్య విద్యాలోకానికి అందించిన సేవలు కొనియాడారు. విద్యతో పాటు సామాజిక తదితర సేవా రంగాలలో అయన అందించిన సేవలు చిరస్మరణీయంగా ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు యాభైవేల




రూపాయల నగదును బత్తుల భూమయ్య జ్ఞాపకార్థం అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన, ఉపాధ్యాయులు దూస రమేష్, ఎండి అజ్గర్ అలీ, పిట్టల లక్ష్మయ్య, యామ తిరుపతి, సిరిపురం ఆనందం, కూచి రాజేశం, కల్లెపల్లి రత్నం, కల్లెం సంజీవరెడ్డి, సంబోజి రాజేష్, యామ పోచమల్లయ్య, కడారి శేఖర్, బిజిలి కనుకయ్య, ఎం. మల్లికార్జున్, ఎం. లక్ష్మీపతి, బి. ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలులో ప్రభుత్వం మొద్దు నిద్ర

**- బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ**

వేములవాడ, ప్రభాతవార్త.



రైతులు వరి కోతలు మొదలుపెట్టి నెల రోజులపై అవుతుందని, ఇప్పటి వరకు వడ్లు కల్లాల్లో అకాల వర్షాలతో తడిసి మొలకెత్తుతున్న రాష్ట్ర ప్రభుత్వం వడ్ల కొనుగోలు విషయంలో మొద్దు నిద్ర వహిస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ మండిపడ్డారు. బిజెపి నాయకులు శనివారం వడ్లకల్లాల్లో సందర్శించి, వడ్లను పరిశీలించి, రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ వెంటనే రైతు ఖాతాల్లో జమా చేయాలని, వడ్ల కొనుగోలు జరిపే వరకు బిజెపి రైతుల పక్షాన నిరంతరం పోరాడుతుందని అన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, బిజెపి పట్టణ అధ్యక్షులు, కౌన్సెలర్ రేగుల సంతోష్‌బాబు, రూరల్ ఎంపిపి బండ మల్లేశం, సంటి మహేష్, కోల కృష్ణ స్వామి, గోపు బాలరాజు, మైలారం శ్రీనివాస్, గుడిసె మనోజ్, మెరుగు లక్ష్మణ్, పిన్నింటి హనుమండ్లు, వాసం మల్లేశం యాదవ్, లక్ష్మిరాజం, బోనాల శివ, కుమ్మరి మారుతి తదితరులున్నారు.

## విద్యార్థులకు ప్రోత్సాహక ఆర్థిక సహాయం

పాలకుర్తి, ప్రభాత వార్త:

మండలంలోని కన్నాల పద్మశాలి సేవా సంఘం ఇటీవల పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రతిభ చూపిన విద్యార్థిని, విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందజేసింది. గ్రామానికి చెందిన పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు అరకాల సతీష్, ప్రధాన కార్యదర్శి పృథ్వీ, కోశాధికారి సిరిపురం శ్రీధర్ నేతృత్వంలో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గతంలో కూడా పలు సేవా కార్యక్రమాలకు ఈ సంఘం చేయూతనిచ్చింది. పదవ తరగతికి సంబంధించిన ముగ్గురు విద్యార్థులకు ఇంటర్ కు సంబంధించిన ఆరుగురు విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని అందించడమే కాకుండా వారి తల్లిదండ్రులను సత్కరించారు. పరీక్షల్లో మంచి ప్రతిభను చూపి కులానికి, గ్రామానికి గుర్తింపు తీసుకురావడం పట్ల వారు విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో కూడా వారు రాణించాలని, తమ సహాయ సహకారాలు ఉంటాయని అధ్యక్షుడు అరుకాల సతీష్ పేర్కొన్నారు. కాగా ఆర్థిక సహాయం అందించడంతో పాటు వారి తల్లిదండ్రులను సన్మానించే కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల గ్రామంలో హర్షం వ్యక్తం అయింది. ఈ కార్యక్రమంలో సలహదారులు బూర్ల నారాయణ, చింతకింది భాస్కర్ తో పాటు కమిటి సభ్యులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమ కేసులను ఎత్తివేయాలని సిఎంను కోరిన వెన్న రాజమల్లయ్య

చొప్పదండి ప్రభాతవార్త:



రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డిని కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు సీనియర్ వైస్ చైర్మన్ వెన్న రాజమల్లయ్య కలిసి తెలంగాణ ఉద్యమ కాలంలో ప్రజలపై నమోదైన కేసులను రద్దు చేయాలని విన్నవించారు. తెలంగాణ సాధించి పది సంవత్సరాలు అవుతున్న సందర్భంగా జూన్ 2న ప్రజలపై నమోదైన కేసులను ఉపసంహరించుకునేలా తగు చర్యలు చెపట్టాలని ముఖ్యమంత్రిని కోరారు. అలాగే తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ పేరున సోనియాగాంధీ ఫెలోషిప్ స్కీమును పిజి, ఎంఫిల్, పి.హెచ్.డి. పరిశోదకులకు వర్తింపచేసేలా పథకాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియాగాంధీకి కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని అన్నారు.

## ఘనంగా కన్యకా పరమేశ్వరి జన్మదిన వేడుకలు

చొప్పదండి ప్రబాతవార్త:

పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మండల ఆర్యవైశ్య సంఘాల సమాఖ్య ఆద్వర్యంలో అమ్మవారి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. పట్టణం, మండలంలోని ఆర్యవైశ్య మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజ కార్యాక్రమాలను నిర్వహించి అమ్మవారికి ఒడిబియ్యాన్ని సమర్పించారు. పూజ కార్యక్రమాల అనంతరం అనప్రసాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘాల సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## గడువు లోపు స్కూల్ యూనిఫామ్‌లు పూర్తిచేయాలి

**అడిషనల్ డీఆర్‌డీఓ శ్రీనివాస్**

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** మహిళా సంఘాలకు తలపెట్టిన స్కూల్ యూనిఫామ్ కుట్టడాలు గడువులోపు పూర్తి చేయాలని జిల్లా అడిషనల్ డీఆర్‌డీఓ శ్రీనివాస్ కోరారు. శనివారం గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రాలలోని కుట్టుమిషన్ కేంద్రాలను సందర్శించారు. జూన్ 5లోపు మహిళా సంఘాలకు విధిగా ఇచ్చిన స్కూల్ యూనిఫామ్ కుట్టడాలు పూర్తిచేయాలన్నారు. వారికి కావల్సిన సూచనలు సలహాలు ఇవ్వడంతో పాటు నాణ్యత పరమైన విషయాలలో తీసుకోవల్సిన పలు అంశాలను వారికి వివరించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న ఇట్టి కార్యక్రమాన్ని అనుకున్న విధంగా అనుకున్న సమయంలో పూర్తి చేయాలని సూచించారు. వారికి కావల్సిన కటింగ్ మిషన్లు అవసరం మేరకు కొనుగోలు చేసి వినియోగంలోని తీసుకరావాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీపీఎం సుధారాణి, ఎపీఎం సుదర్శన్, మహిళా సమైక్య సీసీ వణితలతో పాటుపలువురు పాల్గొన్నారు.



## మత్స్యకారుల వలలో దైయ్య చాప

**రాయపర్తి, మే 18, ప్రభాతవార్త :** మత్స్యకారుల వలలో దైయ్యం చాప వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిర్మలాయపల్లి గ్రామంలోని చెరువులో శనివారం సాయంత్రం మత్స్యకారుల చేపల వలలో దెయ్యం వింత చాప ప్రత్యక్షమైంది దాన్ని చూసిన మత్స్యకారులు ఆశ్యర్యపోయారు. ఈ చాప ఎక్కడ చూడలేదు అని వాపోతున్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు సంకరబోయిన మోగిలి, దొంతరబోయిన రామనర్సు, అన్నెపు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీవారి కళ్యాణం

మెట్‌పల్లి, (ప్రభాతవార్త):

మెట్‌పల్లి మండలంలోని వేంపేట గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం కన్నుల పండువగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్ని పురోహితులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో పురోహితులు స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పూజలు జరిపారు. స్వామి వారికి నిత్యహోమం, పూర్ణహుతి వంటి తదితర పూజలను నిర్వాహకులు నిర్వహించారు. అనంతరం ఆలయం పురోహితుడు వామన చక్రపాణి ఆధ్వర్యంలో పురోహితులు వేదమంత్రోచ్ఛరణల మధ్య భాజా భజంత్రీలతో అంగరంగ వైభవంగా కళ్యాణం జరిపారు. శ్రీవారి కళ్యాణానికి టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్‌రావు, కృష్ణారావులు పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు జరపగా పురోహితులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కళ్యాణంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, జెట్టి లింగం, నాయకులు కొమ్ముల రాజేశ్వర్‌రెడ్డి, మామిడి నారాయణరెడ్డి, గోరుమంతుల ప్రవీణ్‌కుమార్, కల్లెడ గంగాధర్, ఏలేటి వినోద్, చిలువేరి నరేందర్, రాజేందర్, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## ఎల్‌ఓసీ మంజూరు చేయించిన ప్రభుత్వ విప్

కథలాపూర్, (ప్రభాతవార్త):



కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన గంగరాజం అనారోగ్య పరిస్థితి వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నందున వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రి వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించాలని ఆదేశిస్తూ ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు 2,50,000/- రూపాయలు మంజూరు చేయించారు. అత్యవసర ఆరోగ్య చికిత్స నిమిత్తం ఎల్‌ఓసీ మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రజలందరీ బాధ్యత

## మున్సిపల్ కమీషనర్ టి. మోహన్

మెట్‌పల్లి అర్బన్, (ప్రభాతవార్త):

జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా ఆదేశాలతో పౌర సంబంధాల శాఖ వారి నేతృత్వంలో మున్సిపల్ కమీషనర్ టి. మోహన్ ద్వారా బస్సు డిపో వద్ద, చావిడి వద్ద, కొత్త బస్టాండ్ వద్ద కళా బృందాలు పారిశుద్ధ్య సిబ్బందికి, ఆర్పీలకు, ప్రజలకు పారిశుద్ధ్యం గురించి అవగాహన కల్పించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మురికి కాలువలలో చెత్త వేయకుండా మున్సిపల్ ఆటోలకు అందివ్వాలని తడి పొడి చెత్త వేరు చేసి ఇవ్వాలని తెలిపారు. రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని చుట్ట పక్కల మురికి నీరు ఉన్నచో ఉండకుండా చూడాలని అక్కడ బ్లీచింగ్ చల్లాలని దోమల నివారణ చేపట్టాలని పారిశుద్ధ్య సిబ్బందికి తెలిపారు. పారిశుద్ధ్య సిబ్బంది ఎండలో జాగ్రత్తగా ఉండి విధులు నిర్వహించాలని మంచినీరు వెంబడి



పెట్టుకోవాలని అవగాహన చేస్తూ పాట రూపంలో విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ గుర్రం రత్నాకర్, సిబ్బంది పారిశుద్ధ్య సిబ్బంది ముజీబ్, నిజాం, అశోక్, నరేష్, కళాబృందాలు పాల్గొన్నారు.

## వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం

మెట్‌పల్లి, (ప్రభాతవార్త):



మెట్‌పల్లి మండలంలోని ఆత్మనగర్ గ్రామంలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూర్, ఆత్మనగర్ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో అర్చకులు నరేందర్ మంత్రోచ్ఛరణల మధ్య ఉదయం స్వామి వారి సుప్రభాత సేవ, నిత్యపూజల కార్యక్రమం అనంతరం వైభవంగా కళ్యాణం నిర్వహించారు. ఈ జాతర మహోత్సవానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీగద్దే నరహరి అన్నపూర్ణ దంపతులు మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించగా భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు దొంతి నవీన్, నోముల రవి, మెడిచెలిమెల రవీందర్, అమర్, ప్రణయ్, రాజు, గణేష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# తడిచిన ధాన్యం వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలి

## బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, న్యాయవాది పుప్పాల లింబాద్రి

మెట్‌పల్లి టౌన్, (ప్రభాతవార్త):

అకాల వర్షంతో తడిచిన ధాన్యం వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, న్యాయవాది పుప్పాల లింబాద్రి అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తడిచిన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారన్నారు. ధాన్యం కొనుగోలులో జాప్యం జరుగుతుందని అధికారులు చొరవ తీసుకొని వేగం పెంచాలని కోరారు. అకాల వర్షంతో అన్నదాతలు మార్కెట్ యార్డులలో తీవ్ర అవస్థలకు గురు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీటిలో కొట్టుకు పోయిన



ధాన్యమునకు కూడా డబ్బులు చెల్లించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారన్నారు. ఈ సమావేశంలో బీఎస్పీ నాయకులు సురాజ్, బాలరాజు, అమర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభించిన ముత్తయ్యరెడ్డి

మెట్‌పల్లి, (ప్రభాతవార్త):



పట్టణంలోని మినీ స్టేడియంలో జగిత్యాల జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలను అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ ఏలేటి ముత్తయ్యరెడ్డి శనివారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముత్తయ్యరెడ్డి మాట్లాడుతూ పదవ తెలంగాణ రాష్ట్ర సీనియర్స్ మరియు యువతి యువకులు మరియు ఫస్ట్ తెలంగాణ కిడ్స్ చిన్నారి బాల బాలికలకు పోటీలు నిర్వహించామన్నారు. సుమారు 250 మంది క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొని 30 మంది విజయం సాధించారని, గెలుపొందిన 30 మంది వచ్చే నెల 6, 7 నెలలో హనుమకొండలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. ఎనిమిది సంవత్సరాల క్రీడాకారులకు విద్యార్థిని విద్యార్థులకు గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ అందజేశారు. విద్యార్థులు చిన్నతనం నుండి క్రీడల వల్ల శారీరక దృఢత్వం పెరుగుతుందని ప్రతి ఒక్కరి ఆలోచన మెరుగవుతుందని గెలుపు ఓటములను సహజంగా తీసుకొని ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కొమురయ్య, యద్దపురం అంజయ్య, గజిలీ రాందాస్, ఉపాధ్యాయులు మరిపెల్లి కార్తీ, సీహెచ్ శంకర్, భవాని కొమురయ్య, ఆల్‌రౌండర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఉన్నది రైతు ప్రభుత్వం

## సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు

మెట్‌పల్లి, (ప్రభాతవార్త):

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధాన్యం కొనుగోలు పట్ల రైతులు పూర్తి సంతృప్తితో ఉన్నారని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. శనివారం మెట్‌పల్లి మండలంలోని వేంపేట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అక్కడి రైతులు ఏలేటి రాజారెడ్డి, గద్దం సాయిరెడ్డిలతో పాటు మిగతా రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రం పరిశీలన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ఇది ప్రజా ప్రభుత్వం అని అన్నారు. గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తప్ప తాలూ పేరుతో రైతులను నిండా ముంచిందని, రైస్ మిల్లర్లకు లాభం చేసి కమీషన్లు దండుకున్నారని విమర్శించారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం తప్ప తాలు కటింగ్ అనేది లేకుండా మూడు రోజుల్లో కొన్న ధాన్యంకు సంబంధించిన డబ్బులు రైతు ఖాతాల్లో జమ



చేస్తుందని అన్నారు. ఈ పర్యటనలో జువ్వాడి కృష్ణారావు వెంట మెట్‌పల్లి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి, మెట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, లక్ష్మణ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెల్మ రాజారెడ్డి, ఏనుగు బుచ్చిరెడ్డి, కొట్టాల జీవన్, పెంటపర్తి శ్రీనివాస్, పల్లి శేఖర్, కొనుగోలు కేంద్రం ఉద్యోగి గద్దం తేజ, రైతులు, గ్రామ ప్రజలు ఉన్నారు.